ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 11, డిసెంబర్ 2025 16 పేజీలు






# నేడే తొలి విడత.. పల్లె పోరు

- గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం
- తొలి విడతలో 172 పంచాయతీ స్థానాలకు ఎన్నికలు
- ఎన్నికల బరిలో 488 మంది సర్పంచ్ అభ్యర్థులు
- ఉత్కంఠత రేపుతున్న ఎన్నికల పోరు
- ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్

ఖమ్మం డిసెంబర్ 10, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా తొలి విడత ఎన్నికల పోరుకు సర్వం సిద్ధమైంది. నేటి ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఎన్నికలు జరగనున్నాయి. అనంతరం కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమై తుది ఫలితాలు వెల్లడి కానున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో స్థానికంగా ఉత్కంఠకు తెర లేపుతున్నాయి.

**నేడు ఎన్నికలు జరిగే పంచాయతీలు ఇవే :**

తొలి విడత 7 మండలాల్లోని 172 గ్రామపంచాయతీలో 488 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ పడుతుండగా, 1415 వార్డులకు గాను 3424 మంది వార్డు స్థానాలకు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. బోనకల్లు మండలంలో 21 గ్రామ సర్పంచు స్థానాలకు 47 మంది పోటీ పడుతుండగా, 197 వార్డులకు 427 మంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు. ఈ మండలంలోఒక సర్పంచ్ స్థానం అయింది. చింతకాని మండలంలో 24 గ్రామ పంచాయతీలకు జరిగే ఎన్నికలకు 66 మంది సర్పంచ్ అభ్యర్థులు

8వ పేజీలో...



2వ పేజీలో...

# పట్టణంలో అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలి

- నాణ్యత ప్రమాణాలపై థర్డ్ పార్టీ ఏజెన్సీ తో తనఖీ లు చేయాలి
- వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
- అధికారులతో సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**మధిర డిసెంబర్ 10 ప్రభాతవార్త**

మధిర పట్టణంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నిర్దేశించిన గడువులోగా పూర్తయ్యాల అధికారులు గుత్తేదారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. బుధవారం మధిరలోని ప్రజా భవన్ లో ఏర్పాటు చేసిన అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మధిర పట్టణంలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలతో ఈ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు కాంట్రాక్టర్లు సమన్వయంతో ప్రజల కు అనుకూలంగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తిచేసిన పనులకు సంబంధించి పారదర్శకతను నిర్దేశించేందుకు వీలుగా థర్డ్ పార్టీ ఏజెన్సీ తో పనులను తనిఖీలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి



2వ పేజీలో...

- ప్రతి పోలింగ్ స్టేషన్లో పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు
- పోలింగ్ సరళిని ఏఆర్ఓకు తెలియజేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

# ప్రత్యేక భద్రత నడుమ పోలింగ్

**భద్రాచలం ప్రభాతవార్త**

భద్రాచలం నియోజకవర్గంలోని గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రిని సెక్టార్లవారీగా సంబంధిత పోలింగ్ స్టేషన్లకు భద్రత నడుమ సిబ్బందిని తరలించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటైల్ అన్నారు. బుధవారం భద్రాచలం లోని మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తో కలిసి పోలింగ్ సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చి వారి వారి పోలింగ్ స్టేషన్ లకు పంపిన అనంతరం ఆయన మాట్లాడుతూ గురువారం నాడు జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలింగ్ స్టేషనులకు ప్రత్యేక పోలీస్ భద్రత నడుమ పూర్తిస్థాయి సెక్యూరిటీతో ఆయా సెక్టార్లకు

## తోర్లపాడులో కాంగ్రెస్, సిపిఎం మధ్య ఘర్షణ

**కాంగ్రెస్ నాయకుడు అద్దంకి రవికి గాయాలు**

**మధిర డిసెంబర్ 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తుర్లపాడు గ్రామంలో బుధవారం కాంగ్రెస్ సిపిఎం శ్రేణుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడం కాంగ్రెస్ పార్టీకి చెందిన అద్దంకి రవికుమార్ గాయపడటం ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీసింది. స్థానికులు తెలిపిన



2వ పేజీలో...

## ప్రత్యేక భద్రత నడుమ పోలింగ్

(మొదటి పేజీ తరువాయి..)

పంపించడం జరిగిందని అన్నారు. ప్రతి సెక్టార్ రూటులవారీగా పోలింగ్ స్టేషన్లను బట్టి సిబ్బందిని చేరవేయడానికి 20 టాటా మ్యాజిక్ వాహనాలతో పది లొకేషన్లలో ముగ్గురు రూట్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, 60 పోలింగ్ స్టేషన్లకు గాను, 60 పోలింగ్ స్టేషన్కు 60 పి ఒ లు,240 ఒపిఒ లు మరియు రిజర్వుగా 50 మంది పోలింగ్ సిబ్బందిని కూడా నియమించడం జరిగిందని అన్నారు. ఎన్నికల విధులకు వెళ్లే పోలింగ్ స్టేషన్ల సిబ్బందికి చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, అలాగే పోలింగ్ స్టేషన్లలో కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని, పోలింగ్ స్టేషన్లలో నియమించబడ్డ సిబ్బందికి ముందుగా పోలింగ్ మెటీరియల్ ఇవ్వడం జరిగిందని, వారు సామాగ్రి సరిచూసుకున్న అనంతరం గ్రామపంచాయతీ జిల్లా రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు మరియు సహాయ ఎన్నికల అధికారి నారాయణ సమక్షంలో పోలీస్ స్టేషన్ నుండి బ్యాలెట్ బాక్సులు తీసుకొని వచ్చి పోలింగ్ సిబ్బందికి అందించడం జరిగిందని అన్నారు.ప్రతి పోలింగ్ స్టేషన్లో పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, సంబంధిత పోలింగ్ సిబ్బంది వారి వారి పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న తర్వాత 11 వ తేదీనాడు జరిగే ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సాయంత్రం వరకు పూర్తి చేసుకోవాలని, 11 వ తేదీ ఉదయం సెక్టరల్ ఆఫీసర్లు, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ కు సిల్ వేసి ఉదయం ఏడు గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ అయిపోయే సమయంలో ఓటర్లు గనక ఉంటే ప్రత్యేకంగా తయారు చేసిన స్లిప్పులను అందించి ఓటింగ్ ప్రక్రియ అయిపోగానే సామాన్లన్నీ జాగ్రత్తగా తీసుకొని భద్రత నడుమ సెక్టర్ ఆఫీసర్ల సమక్షంలో తిరిగి తీసుకురావాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి ఏ చిన్న సమస్య వచ్చినా సొంతంగా నిర్ణయం తీసుకోవద్దని, ఏ సమస్య ఉన్న సంబంధిత సెక్టరల్ అధికారికి మరియు ఏఆర్ఓకి తెలియజేయాలని అన్నారు. పోలింగ్ ఏజెంట్ల ద్వారా టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు గురించి సమస్య వస్తే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కరించుకోవాలని అన్నారు. ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైన దగ్గర్నుండి అన్ని పోలింగ్ స్టేషన్ ల నుండి గంటకు ఒకసారి పోలింగ్ సరళిని తప్పనిసరిగా ఏఆర్ఓకి తెలియజేయాలని అన్నారు. పోలింగ్ సెక్టరల్ అధికారుల నుండి మొదలుకొని పి ఒ లు, ఏపీవోలు ,ఒపిఒలు మరియు పోలింగ్ స్టేషన్లో వివిధ పనులకు నియమించిన సిబ్బంది అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామపంచాయతీ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా సహకరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్,తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఆర్ఐలు, ఎంపీడీవో, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భళా... బాలోత్సవం

**కనువిందు చేసిన శాస్త్రీయ నృత్యాలు**

**బాల బాలికలకు పోటీలు**




**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త**

బాల బాలికల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు నిర్వహించిన బాలోత్సవ సంబరాలు శాస్త్రీయ నృత్యాలతో పాటల పోటీ వకృత్వ పోటీ వ్యాసరచన పోటీలు చిత్రలేఖన పోటీలు కనువిందు చేశాయి. చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు అబ్బురపరిచాయి. ఖమ్మం మంచికంటి ఫంక్షన్ హాల్ నందు బుధవారం ఉదయం 10 గంటలకు నుండి శుక్రవారం వరకు మూడు రోజులపాటు జరుగనున్నాయి .ఈ బాలోత్సవంను ఘనంగా ప్రారంభించారు .ముందుగా జాతీయ జెండా మరియు బాలోత్సవం జెండాను బోడేపూడి విజ్ఞాన కేంద్రం జనరల్ మేనేజర్ మరియు బాలోత్సవం కన్వీనర్ వై శ్రీనివాసరావు, తుమ్మల వెంకట్రావు ఆవిష్కరించారు. అనంతర ప్రారంభం సందర్భంగా రిబ్బన్ కటింగ్ బాలోత్సవం నిర్వాహకురాలు కానూరి హిమబిందు చేసారు.. బోడేపూడి విజ్ఞాన కేంద్రం, టి పి ఎస్ కె, ఆల్ పెన్షనర్స్, జె వి వి మరియు ఎస్ ఎఫ్ ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో ఖమ్మం నగర బాలోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది.. నగర నలుమూలల నుండి వివిధ విద్యా సంస్థల బాలబాలికలు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో బాలోత్సవం కన్వీనర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి నుండి మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ కార్యక్రమంకు విశేష ఆదరణ లభించిందని, ఈ కార్యక్రమం నుంచి జయప్రదం చేయడానికి బాలోత్సవ నిర్వాహక బృందం చాల కృషి చేసారని అదే విధంగా వివిధ ప్రభుత్వ మరియు ప్రయివేటు విద్యా సంస్థలు తమ తమ స్టూడెంట్స్ ని పంపించి జరగబోయే అన్ని కార్యక్రమాలలో భాగస్వామ్యం చేసినందుకు అభినందనలు తెలియచేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ మెంబర్స్ హిమబిందు, సామినేని నాగేశ్వరరావు, జనార్దన్ స్వామి, వాసిరెడ్డి వీరభద్రం,ఎస్ కె అఫ్జల్,ఎన్ గోవిందరావు,వై మధు సూదన్ రావు,ఎమ్ సుబ్బారావు,ఎస్ కె జానీ,వివి లక్ష్మీ నారాయణ, వై రవికుమార్, జి శ్రీదేవి, మోహన్, కళ్యాణం నాగేశ్వరరావు, సీత, విజయలక్ష్మి ప్రమీల, మల్లిక, రామారావు, పారుపల్లి అరుణ, విప్లవ్, బండారు రమేష్ ,తాతా రాఘవయ్య, భాస్కర్ రావు,రామ శేఖరం,వుచ్చికాయల వెంకటేశ్వరరావు, కె రాములమ్మ,మచ్చా సూర్యం తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలకు న్యాయ నిర్ణేతలుగా ఆయా సబ్జెక్ట్స్ కు సంబంధించిన నిపుణులు వ్యవహరించారు.

## బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ**

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్10,(ప్రభాతవార్త):**

మహబూబాబాద్ జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు గట్టి కృషి సల్పాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కోర్టు ఎదుట నిర్వహించిన బాల్ వివాహ్ ముక్త్ భారత్ క్యాంపెయిన్లో పాల్గొన్న జడ్జి మాట్లాడుతూ సమాజం సంతోషంగా మనుగడ సాగించడానికి వివిధ చట్టాలు చేశారని చట్టాలు ఉల్లంఘించినట్లైతే సంతోషం దూరం అవడమే కాకుండా శిక్షలు అనుభవించాల్సి వస్తుందన్నారు. 2006లోనే బాల్య వివాహాలను నిరోధిస్తూ చట్టం వచ్చినప్పటికీ అది నేటికి పూర్తిగా అమలుకు నోచుకోవట్లేదని అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి షాకెల్లి శాలిని మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు వందరోజుల క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని ఈ క్యాంపెయిన్లో ఉచిత న్యాయ సేవల టోల్ ఫ్రీ నెంబర్ 15100, చైల్డ్లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, ప్రత్యేక శిక్షణ తరగతులు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంతకాల ఉద్యమాన్ని, సెల్ఫీపాయింట్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వాతి మురారి, కృష్ణతేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్చందర్రావు, జిల్లా సంక్షేమ అధికారిని సబిత, చైల్డ్వెల్ఫేర్ అధ్యక్షురాలు డాక్టర్ నాగవాణి, న్యాయవ్యాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కక్షిదారులు, సాధారణ ప్రజలు పాల్గొన్నారు.

## పట్టణంలో అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టేలా అధికారులు కృషి చేయాలని ఇందుకుగాను వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేయాలని సూచించారు. మధిర మున్సిపాలిటీ కి నూతన భవన నిర్మాణానికి సంబంధించి సమీక్షించిన ఆయన కార్యాలయ భవనానికి సంబంధించిన ప్లాను అధికారుల నుండి స్వీకరించి పరిశీలించారు. ప్రజల సమస్యల పరిష్కారంలోనిర్లక్ష్యంగా వ్యవహరించినవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తోర్లపాడు లో కాంగ్రెస్, సిపిఎంల మధ్య ఘర్షణ

(మొదటి పేజీ తరువాయి..)

వివరాల మేరకు గ్రామంలో గురువారం జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ కి చెందిన వార్డుల అభ్యర్థులు పార్టీ శ్రేణులతో సమావేశం అయి ఇంటింటి ప్రచారంలో వెళుతున్న క్రమంలో సిపిఎం పార్టీకి చెందిన వారు పరుష పదజాలంతో దూషణలకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈక్రమంలో సిపిఎం పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య తోపులాట జరగడం సిపిఎం పార్టీకి చెందిన మద్దాల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ల మధ్య తోపులాట జరగడంతో రవి కింద పడిపోవడం జరిగింది. ఈ సంఘటనతో అద్దంకి రవికుమార్ కు చేతికి తీవ్ర గాయం శరీరంపై స్వల్ప గాయాలు కావడంతో ఆయనను మధిరలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో మధిర పట్టణ సీఐ దోమల రమేష్, రూరల్ ఎస్సై లక్ష్మీ ్య భార్గవి తో పాటు సిబ్బంది గ్రామానికి చేరుకొని గ్రామంలో పరిస్థితిని చక్కదిద్దారు. ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఈ సంఘటనపై అద్దంకి రవి మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాయకులు తనపై ముందస్తు కుట్రతోనే దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. కొంతకాలం నుండి తనను హత్య చేయాలని ప్లాన్ వేశారని ఈ నేపథ్యంలోనే ఈ సంఘటనను కావాలని సృష్టించి దాడి చేశారని రవి ఆరోపించారు. గ్రామంలో జరిగిన సంఘటనపై పోలీసులు విచారణ చేపడుతున్నారు. ఆరోపణలు ఖండించిన సిపిఎంతోర్లపాడు గ్రామంలో జరిగిన సంఘటన లో అద్దంకి రవికుమార్ ఆరోపణలను సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కళ్యాణపు వెంకటేశ్వరరావు ఖండించారు. పోలీసులు ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో పారదర్శకమైన విచారణ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు

## విద్యార్థులకు భవిష్యత్తుపై మార్గదర్శకత్వం

**చిన్నగూడూరు,డిసెంబర్10,(ప్రభాతవార్త):**

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్ ఉన్నత విద్యా, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించే మార్గదర్శకత్వం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఆసక్తులు, ప్రతిభకు అనుగుణంగా సరైన కోర్సులు, పోటీ పరీక్షలు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో లభ్యమయ్యే అవకాశాల అవగాహన కల్పించారు. వక్తలుగా కాశీం, వరుణ్ హాజరై విద్యార్థులకు భవిష్యత్తుకు లక్ష్య నిర్ధారణ, సమయ నిర్వహణ, నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతపై ఉపయోగకరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషా శ్రీ మాట్లాడుతూ విద్యార్థుల ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ కేరీర్ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, ఉపేందర్, రమాదేవి, శ్రీనివాస్, విద్యార్థులను ప్రోత్సహించారు.

## స్థానిక ఎన్నికలకు సర్వం సిద్ధం

**మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):**

మహబూబాబాద్ జిల్లాలో స్థానిక ఎన్నికల్లో ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశారు. జిల్లాలో మొత్తం 4110 పోలింగ్ స్టేషన్లలో మొదటి విడతలో 146సర్పంచ్ స్థానాలు, 1072వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండవ విడతలో 143సర్పంచ్, 1109వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మూడవ విడతలో 150సర్పంచ్, 1140వార్డు స్థానాలకు ఎన్నికల జరగనున్నాయి. ఈ మూడు విడుతల్లో 43సర్పంచ్ స్థానాలు, 789వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 200మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రానికి ఒక పిఒ, ఒక ఓపిఒ, 201నుండి 400మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రానికి ఒక పిఒ, ఇద్దరు ఓపిఒలు, 401నుండి650ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రానికి ఒక పిఒ, ముగునగురు ఓపిఒలు పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహించనున్నారు.

# గ్రామపంచాయతీలో చిత్ర విచిత్రాల పొత్తులు..!

**కారేపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త**

పంచాయితీ ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరిగేవే.. అయినప్పటికీ రాజకీయ పార్టీలదే పై చేయిగా నిలుస్తుంది. వివిధ పార్టీలు బలపరిచిన అభ్యర్థులే ప్రధాన పోటీ అభ్యర్థులుగా నిలుస్తున్నారు. దాంతో చిత్ర విచిత్రాల పొత్తులు సాగుతున్నాయి. పంచాయితీ ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరిగేవే.. అయినప్పటికీ రాజకీయ పార్టీలదే పై చేయిగా నిలుస్తుంది. వివిధ పార్టీలు బలపరిచిన అభ్యర్థులే ప్రధాన పోటీ అభ్యర్థులుగా నిలుస్తున్నారు. దాంతో చిత్ర విచిత్రాల పొత్తులు సాగుతున్నాయి. సింగరేణి మండలంలో 41 గ్రామపంచాయతీలలో ఆరు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడంతో ఈ నెల 17వ తేదీన స్థానిక సంస్థ ఎన్నికలకు 36 గ్రామపంచాయతీలు ఎన్నికలు జరగనున్నాయి పంచాయతీలలో ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచులు వార్డు సభ్యులు బుధవారం నుండి ప్రచార కార్యక్రమం విస్తృతంగా చేపట్టారు పంచాయితీలలో అధికార కాంగ్రెస్ పార్టీలోనే అభ్యర్థులే ప్రత్యర్థులుగా మారడం ప్రతిపక్ష పార్టీలకు విజయం సులువుగా మారింది. ఇకపోతే ఏజెన్సీ ఒక పంచాయితీలో ఏకంగా కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీకి నిలవడం ఆశ్చర్యం వేస్తుంది.

కొన్నిచోట్ల అధికార కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంలో మొదటి నుంచి వర్గాలు ఉన్నాయి. ఈ వర్గాల్లో సర్పంచి వార్డు సభ్యుల అభ్యర్థు లు నచ్చక పోవడం మరో పార్టీతో జతకట్టి ఎన్నికల బరిలో నిలిచారు. ఈ పొత్తులు ఇలా ఉండగా ప్రచారాలకు వెళుతున్న నాయకులను చూసి ఓటర్లు ముక్కున వేలేసుకుంటున్నారు. విచిత్రమైన నాయకులు విచిత్రమైన పొత్తులతో గ్రామాలలో తనదైన శైలితో ప్రజలను ఆకర్షణ చేసుకుంటూ డబ్బు బలంతో కొంతమంది, మందు పోసి మాయ చేస్తూ గారడీలు చేస్తున్న ఇంకా కొంతమంది నాయకులు ఇలా మూడు సంవత్సరాలకు ఒకసారి ఐదు సంవత్సరాలకు ఒకసారి పార్టీలు మారుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటుందో వారి పార్టీలో చేరి నాయకులు కొంతమంది పూటలు గడుపుతూ పైరవీలు చేసుకుంటూ సంపాదించుకుంటున్న కొంతమంది నాయకులకు కలిసి వస్తుంది. వారు చూసుకునే పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల అధికార కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంలో మొదటి నుంచి వర్గాలు ఉన్నాయి. ఈ వర్గాల్లో సర్పంచి వార్డు సభ్యుల అభ్యర్థు లు నచ్చక పోవడం మరో పార్టీతో జతకట్టి ఎన్నికల బరిలో నిలిచారు. ఈ పొత్తులు ఇలా ఉండగా ప్రచారాలకు వెళుతున్న నాయకులను చూసి ఓటర్లు ముక్కున వేలేసుకుంటున్నారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా...
### నందా తండాను నంబర్ వన్ గా తీర్చిదిద్దుతా.
### . పంచాయతీలో బలరాం విస్తృత ప్రచారం




**చుంచుపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**

పంచాయతీ ఎన్నికల్లో ఈసారి ఒక్క అవకాశం ఇవ్వాలని, ప్రజలు ఓట్లతో ఆశీర్వదించండి అని నందతండా పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మాలోత్ బలరాం అన్నారు. చుంచుపల్లి మండలం గ్రామపంచాయతీలో ఎన్నికలు ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రభుత్వాన్ని నుండి వచ్చేటువంటి బడ్జెట్ల గురించి ప్రజలకు తెలియపరుస్తూ అభివృద్ధి దిశగా నడిపించడానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పున్నారు. స్థానిక ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బలరాంకు మద్దతు ప్రకటిస్తున్నారు. నందా తండాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి జిల్లా తో పాటు రాష్ట్రంలోనే నంబర్ వన్ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దడానికి నిరంతరం కష్టపడతానని ప్రజలకు చెప్తున్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం గ్రామ అభివృద్ధి కోసమే మీలో ఒకడిలా మమేకమవుతూ మీ సమస్యలు తీర్చడానికి నేనున్నానని బలరాం ప్రజలకు హామీ ఇచ్చారు. కావున ప్రజలందరూ కత్తెర గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు. గ్రామంలోని అన్ని వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేసారు. ఈనెల 14న జరిగే ఎన్నికల్లో తనను మంచి మెజారిటీ ఇవ్వాలని కోరుతున్నారు.

## పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
### పోలింగ్ సరళి పరిశీలన కొరకు కలెక్టరేట్ లో 7 స్క్రీన్లు ఏర్పాటు
### 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు
### వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, డిసెంబర్ 10, ప్రభాత వార్త:**



గ్రామ పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేస్తున్న వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు 7 మండలాలకు సంబంధించి జరుగుతున్నాయని, వీటిలో మొత్తం 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, 1006 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టామని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళి పర్యవేక్షించేందుకు మండలానికి ఒకటి చొప్పున కలెక్టరేట్ లో మానిటరింగ్ సెల్ లో 7 స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడత పోలింగ్ ప్రక్రియను కలెక్టర్ తో పాటు సాధారణ పరిశీలకులు ఇతర ఉన్నతాధికారులు నిశితంగా పరిశీలించి, సజావు ఎన్నికల నిర్వహణకు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చివరిసారి క్రాస్ చెక్ చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, ఈడిఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు హనుమా చారి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య మండల పర్యటన ను విజయవంతం చేయండి

**కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో ఇల్లందు ఎమ్మె ల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రి కల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గురువారం ఉదయం 7 గంటల నుండి పర్యటిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి బుధవారం తెలిపారు. కామేపల్లి, రామ కృష్ణాపురం, మద్దులపల్లి, బాసిత్ నగర్, ముచ్చర్ల, జాస్తిపల్లి, పండితాపురం, గోవిందాల, నెమలిపురి, బర్లగూడెం గ్రామాలలో పర్యటించి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పార్టీ సర్పంచ్ అభ్యర్థులతోపాటు వార్డు సభ్యుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షు లు, పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహి ళా నాయకులు అధిక సంఖ్యలో ఈ కార్య క్రమంలో పాల్గొని విజయవంతం చేయాల ని ఆయన కోరారు.

## ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు: కలెక్టర్

**ఖమ్మం, డిసెంబర్ 10, ప్రభాత వార్త:**



ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటప్పుడు ఓటరు గుర్తింపు కార్డు లేని పక్షంలో ఇతర 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. 1) ఆధార్ కార్డు 2) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు 3) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్ 4) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు 5) డ్రైవింగ్ లైసెన్స్ 6) పాన్ కార్డ్ 7) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు 8) ఇండియన్ పాస్పోర్ట్ 9) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ 10) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు 11) ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు 12) దివ్యాంగుల గుర్తింపు కార్డు 13) పట్టాదార్ పాస్ పుస్తకం 14) రేషన్ కార్డు 15) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం 16) ఫ్రీడం ఫైటర్ ఐ.డి కార్డ్ 17) ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పి.ఆర్. స్మార్ట్ కార్డు 18) ఎంపీ లకు జారీ చేయబడిన గుర్తింపు కార్డు పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ అన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు.

## నేరాలు-దారుణాలు

## పొన్నెకల్లు కాంగ్రెస్ అధ్యక్షులుగా వల్లభనేని అశోక్ నియామకం



**కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా వల్లభనేని అశోక్ నియమితులయ్యారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశమై గ్రామ శాఖ అధ్యక్షులుగా వల్లభనేని అశో క్ ను నియమించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి, అర్హులైన వారందరికీ ప్రభుత్వ ఫలాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపా రు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా నియ మించినందుకు పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి అశోక్ ని అభినందించారు. అనంతరం మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి పార్టీ శ్రేణులంతా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ స మావేశంలో నాయకులు నాగండ్ల వెంకటేశ్వరరావు, మల్లెల వసంతరావు, శిలా సాగ రపు నాగేశ్వరరావు, కిరణ్, ఆనందరావు, నాగయ్య, బోరిగొర్ల రమేష్, జి.శ్రీనివాస్ రెడ్డి, వల్లభనేని అప్పారావు, బంకనాగేశ్వరరా వు, చంద్రశేఖర్, బల్లాల వెంకటేశ్వర్లు, గో పి, రమేష్, వెంకట్ రెడ్డి, సోమయ్య తది తరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలి
### ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయొద్దు
### ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి బి.శ్రీనివాసులు



**కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**

పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్య ర్థులు ఎన్నికల నిబంధనలను విధిగా పాటించాలని ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి బి. శ్రీనివాసులు, కారేపల్లి సిఐ ఎన్.సాగర్ కోరారు. కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పం చాయతీ ఎన్నికలపై బుధవారం నిర్వహిం చిన అవగాహన కార్యక్రమంలో వారు పా ల్గొని ప్రసంగించారు. ప్రతి అభ్యర్థి బాధ్యత గా



వ్యవహరించాలన్నారు. ఓటర్లను ఎ లాంటి ప్రలోభాలకు గురి చేయొద్దు అన్నా రు. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసుల సూచనలు పాటిం చాలన్నారు. ముఖ్యంగా 163 బిఎన్ఎస్ యాక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అను మతి లేదని ఈ విషయాన్ని గమనించి అందరూ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కును విని యోగించుకోవాలని కోరారు. ఈ సమావేశం లో ఎస్సై పి శ్రీకాంత్, స్థానిక పంచాయతీ కార్యదర్శి విక్రమ్, పోలీస్ సిబ్బంది, ఎన్నిక ల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పక్షాల నాయకులు, ఓటర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

**ప్రలోభాలకు లోనుకావద్దు**

**ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట**

*చర్ల,డిసెంబర్10,(ప్రభాతవార్త )*

పంచాయతీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట అన్నారు. భుదవారం చర్లలోని ప్రభుత్వ జునియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని నిషితంగా పరిశీలించారు. కేంద్రంలోని ప్రతి కౌంటర్‌ను, పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న సామాగ్రి పంపిణీ విధానాన్ని, చెక్‌లిస్ట్ ప్రకారం జరుగుతున్న ప్రక్రియలను అధికారులను అడిగితెలుసుకున్నారు. బ్యాలెట్ పేపర్లు బ్యాలెట్ బాక్సులు సీల్‌లు స్టాంపులు ఫారమ్‌లు తదితర ఎన్నికల సామాగ్రి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయా అని తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు సీసీ కెమెరాల పనితీరు భద్రతా సిబ్బంది హాజరు డబుల్‌లాక్ సిస్టమ్‌ను పరిశీలించి ఎటువంటి భద్రతా లోపాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా తప్పులు లేకుండా నిర్వహించడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలింగ్ సిబ్బందికి అవసరమైన సహకారం తక్షణమే అందించాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన త్రాగునీరు విశ్రాంతి గదులు భోజన సదుపాయాలను కూడా పరిశీలించి ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందితో కలిసి భోజనం చేశారు. అనంతరం సుబ్బంపేట గ్రామంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన మౌలిక వసతులు వికలాంగులకు ఏర్పాటు చేసిన ర్యాంపులు త్రాగునీరు విద్యుత్ టాయిలెట్ సదుపాయాలు వెబ్‌కాస్టింగ్ కోసం అమర్చిన వీడియో కెమెరాల పనితీరును సమీక్షి ంచారు. పోలింగ్ రోజున ఎటువంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు పూర్తి స్థాయిలో అమలులో ఉండాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఆర్.కొత్తగూడెంలోని శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లయబిలిటీ యూనిట్‌ను సందర్శించి మహిళలు తయారు చేస్తున్న ఇప్పపువ్వు లడ్డు బర్ఫీ చాక్లెట్ టీ పొడి నల్లేరు పచ్చడి తదితర ఉత్పత్తులను పరిశీలించారు. ఇప్పపువ్వు సేకరణ విధానం నాణ్యత నిల్వ విధానాలు మార్కెటింగ్ అవకాశాలపై సభ్యులతో చర్చించారు. విప్ప చెట్ల లెక్కింపు చేపట్టాలని సూచిస్తూ పండ్లు నేలపై పడకుండా నెమ్మదిగా సేకరించేందుకు అవసరమైన నెట్లను అందిస్తామని హామీ ఇచ్చారు. విప్పపువ్వు ఎండబెట్టేందుకు సోలార్ డ్రైయర్లు అవసరం ఉందని సభ్యులు కోరగా వాటి ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామన్నారు.





## బాల్య వివాహాల విముక్తి లక్ష్యం

## భేటీ బచావో బేటి పడావో

*బూర్గంపహాడ్,డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

బాల్యవివాహాల విముక్తి లక్ష ్యంగా బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ సంతోష రూప అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామంలో మహిళా



సాధికార శాఖ కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ లింగ వివక్షత లింగ సమానత్వం పి సి పి ఎన్ బి టి యాక్ట్ బాల్య వివాహాలు చేసుకున్నట్లయితే కలిగే అనర్ధాలను విధించబడే శిక్షలు చట్టాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. బేటి బచావో బేటి పడావో స్కీమ్ చైల్డ్ రైట్స్ గురించి వివరంగా తెలుసుకోవాలని పేర్కొన్నారు. సఖి కేంద్రం యొక్క సర్వీసులు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 10 98 మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 181 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, గొడవలు జరిగినప్పుడు పోలీసుల హెల్ప్ లైన్ నెంబర్ 10012 లకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని ప్రతి పౌరునిగా బాధ్యతగా వ్యవహరించాలని బాల్య వివాహాల విముక్తి భారత్గా చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సభ్యులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**దుమ్ముగూడెం మండలంలో నేడే పోలింగ్**

**పోలింగ్ మెటీరియల్ తీసుకొని పీవోలకు చేరిన సిబ్బంది**

*దుమ్ముగూడెం. ప్రభాతవార్త*

మండలంలో గురువారం జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రామ్ తెలిపారు ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద ఎన్నికల మెటీరియల్ తీసుకొని తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు మండలంలోని ఐదు జోన్లుగా విభజించి పదమూడు రూట్లను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు దుమ్ముగూడెం మండలంలో 37 గ్రామపంచాయతీ సర్పంచ్ లకు గాను ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగతా 32 గ్రామపంచాయతీ సర్పంచులకు ఎన్నికలు జరగనున్నాయి 32 గ్రామపంచాయతీలలో 105 మంది అభ్యర్థులు సర్పంచ్ పదవికి పోటీలో నిలిచారు అలాగే 191 వార్డులకు గాను 465 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు ఎన్నికల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ఎన్నికల్లో సుమారు 730 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు రిటర్నింగ్ అధికారులు ఎనిమిది స్టేజ్ 2 ఆర్ వో లు32 స్టేజ్ వన్ ఆర్వోలు 8 మంది విధులు నిర్వహిస్తున్నట్లు విలేకరులకు తెలిపారు దుమ్ముగూడెం మండలంలో 36,762 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 17,370 స్త్రీలు 19,389 ఇతరులు ముగ్గురు ఓటర్లు ఉన్నారు దుమ్ముగూడెం మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని గట్టి పోలీస్ బందు బందోబస్తు నడుమ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు



## మదర్ థెరిస్సా బీఈడీ కళాశాలలో టిఎల్ఎం మే

*భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :*

మదర్ థెరీసా బిఈడి కళాశాలలో బుధవారం రోజున టి ఎల్ ఎం మేళా నిర్వహించారు. ఈ టీఎల్ఎం మేళాకు మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థులు పాల్గొని మేళాను తిలకించారు. వారి వారి సబ్జెక్టుల్లో బోధన పరికరాల వినియోగం గురించి తెలుసుకున్నారు. ఈ మేళాకు మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఇందిర, మదర్ తెరిసా బిఈడి కళాశాల కరస్పాండెంట్ తోట మల్ల ప్రభాకర్, డైరెక్టర్ తోట మల్ల వెంకటరమణ, బీఈడీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని టి ఎల్ ఎం మేళా ను విజయవంతం చేశారు.






## జ్యూడిషల్ కోర్ట్ ప్రాంగణంలో మానవ హక్కుల దినోత్సవం

*భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం జ్యూడిషల్ కోర్టు ప్రాంగనంలో బుధవారం మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా న్యాయమూర్తి శివ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి



వి.శివ నాయక్ మాట్లాడుతూ... సమాజం లో అందరికీ గౌరవం, స్వేచ్ఛ, న్యాయం' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నారని అన్నారు. జాతి, కులం, లింగం లేదా మరే ఇతర హోదాతో సంబంధం లేకుండా మానవలందరకి స్వేచ్ఛా, సమానత్వం, భావ ప్రకటన లాంటి మౌలిక హక్కులు ఉంటాయని, పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రతీ వ్యక్తి సమాజంలో ఒక సభ్యుడిగా అనుభవించే కనీస హక్కులనే మానవ హక్కులు అంటరాని అన్నారు. అనంతరం అడిషన్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ దుర్గా భవాని మాట్లాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం మాట్లాడుతూ ప్రజలందరకి తమహక్కు పై అవగాహన కల్పించే లక్ష ్యం తో ఏటా డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నారని అన్నారు. హక్కుల పరిరక్షణ కు తీసుకోవలసిన చర్యలు గురించి తెలుసుకోవడం, వాటి రక్షణ కోసం పోరాడుతున్న వ్యక్తులు, సంస్థలను గౌరవించడం కోసమే ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమం లో హై కోర్టు న్యాయవాది దేవల్ల రాఘవులు, భద్రాచలం బార్ అసోసియేషన్ నుండి పి.శ్రీనివాసచారీ, సి హెచ్ నాగ అంబేద్కర్, అవులూరు సత్యనారాయణ, బండారు రమేష్, లలిత, సంధ్య, కోర్టు సిబ్బంది, కోర్టు పీసీ లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలకు విస్తృత ఏర్పాట్లు

**తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు**

*భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :*

భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో 60 కేంద్రాలు ఉన్నట్లు, 10 లొకేషనలలో ఎన్నికలు జరుగనున్నట్లు తెలియజేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీస్ శాఖ వారితో బందోబస్త్ ఏర్పాట్లు చేశామని, అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసిల్దార్ దనియాల వెంకటేశ్వర్లు , ఎండిఓ నారాయణలు కోరారు.



# 21 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ పదవికి 64 మంది పోటీ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 10:** గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పంచాయితీ ఎన్నికల్లో పోటీపడుతున్న అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. పలు రాజకీయ పార్టీలు బలపరుస్తున్న అభ్యర్థులతో పాటు స్వతంత్రులుగా కూడా సర్పంచ్ పదవికి పోటీ పడుతుండటంతో పల్లె రాజకీయం ఆసక్తికరంగా మారింది. పలు గ్రామ పంచాయతీల్లో నలుగురు, ఐదుగురు అభ్యర్థులు పోటీ పడుతూ రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. అనంతారం గ్రామపంచాయతీలో కొర్సా రమేష్, ఈసం స్రవంతి 2, అన్నారుపాడు గ్రామపంచాయతీలో భూక్య ప్రసాద్, బాదావత్ మురళీమోహన్, బాధావత్ రాగ్య, బాదావత్ శాంతి, మోహన్లాల్ 5గురు, బేతాళపాడు గ్రామపంచాయతీలో గుగులోతు ప్రియాంక, గుగులోతు లక్ష్మీ, గుగులోతు సునీత, సునావత్ అరుణ, మాలోత్ నీలి 5గురు, బోజ్యాతండా పంచాయతీలో ధారావత్ కైక, మాలోతు స్వరూప, లావిడియా ధ్వాలి 3, చింతలతండా గ్రామ పంచాయతీలో గుగులోతు హచ్చి, ధర్మసోత్ పద్మ 2, గాంధీనగర్ గ్రామ పంచాయతీలో ఇస్లావత్ రమేష్, ధారావత్ దేవిక, బానోతు మంగులాల్, భూక్య కృష్ణ నలుగురు, గుండెపుడి గ్రామపంచాయతీలో భూక్య అరుణ, బానోతు వసంత ఇద్దరు, గుండ్లరేవు గ్రామపంచాయతీలో భూక్య చంద్రబాబు, బానోతు జగన్ ఇద్దరు, గురవాగుతండా గ్రామపంచాయతీలో బానోతు లక్ష్మి, భూక్య లక్ష్మి, బోడా తార ముగ్గురు, కాకర్ల గ్రామపంచాయతీలో పూనెం అరుణకుమారి, బానోతు గుమ్మా, బానోతు బద్రి, బానోతు బుల్లి నలుగురు, కరివారిగూడెం గ్రామపంచాయతీలో ఆంగోత్ ధనమ్మ, బోడ దుర్గ ఇద్దరు, కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో బానోతు జ్యోతి, బానోతు మోతి, బానోతు వినోద, భూక్య జ్యోతి నలుగురు, కొత్తూరు గ్రామపంచాయతీలో అక్కుల రాములు, అక్కుల నరసింహా రావు, బొప్పిరెడ్డి వంశీ ముగ్గురు, మాచినేనిపేట గ్రామ పంచాయతీలో బానోతు కృష్ణ, వాంకుడోత్ సురేష్, సపావట్ వినయ కుమారి ముగ్గురు, మాచినేనిపేట తండా గ్రామపంచాయతీలో బానోత్ రాంబాబు, లకావత్ రెడ్డి, లకావత్ జానకి, లకావత్ రమేష్ నలుగురు, నల్లబండబోడు గ్రామపంచాయతీలో గడిగ సింధు, బచ్చల ఝాన్సీరాణి ఇద్దరు, పడమట నర్సాపురం గ్రామపంచాయతీలో బానోతు జయ, సంఘం లక్ష్మికుమారి ఇద్దరు, పాపకొల్లు గ్రామపంచాయతీలో అజ్మీరా రాంబాబు, బాదావత్ రాంబాబు, భూక్య సుజాత, బానోతు స్వాతి నలుగురు, సాయిరాంతండా గ్రామ పంచాయతీలో ధారావత్ రోజా, బానోతు సుమలత ఇద్దరు, సూరారం గ్రామపంచాయతీలో కొర్రా శివ, చింత జగన్నాథం, బానోతు హరిలాల్ ముగ్గురు, వెంగన్నపాలెం గ్రామపంచాయతీలో ఆంగోతు రామారావు, భూక్య చందా, ఎదళ్ళపల్లి శశికళ ముగ్గురు పోటీలో ఉన్నారు. మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీల్లో జూలూరుపాడు గ్రామపంచాయతీ ఎన్నిక నిలిచిపోగా వినోబానగర్, శంభునిగూడెం గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 21 గ్రామ పంచాయతీలకు ఎన్నిక జరుగుతుండగా మొత్తం 64 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇప్పటికే సర్పంచ్ తో పాటు వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పల్లెల్లో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

## ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్



**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 10:** స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో పోటీలో ఉన్న సర్పంచ్, వార్డుల అభ్యర్థులతో బుధవారం ఎన్నికల నియమావళిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒకరు స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిస్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికలు జరిగే విధంగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీలేదని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడరాదని ప్రజలను హెచ్చరించడమైనది. ఎవరైన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏదైనా ర్యాలీ లేదా బహిరంగ సభ నిర్వహించాలంటే తప్పనిసరిగా మండల తహసీల్దార్, పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎవరైనా ర్యాలీలు లేదా సమావేశాలు నిర్వహించినట్లయితే అట్టి వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో అజయ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, ఎంపీఓ తులసీరామ్, సబ్ ఇన్స్పెక్టర్ బాధావత్ రవి, ఎన్నికల ప్రత్యేక అధికారులు, సిబ్బంది, ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్, వార్డుల అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి ఎక్సలెంట్ స్కూల్ 28వ వార్షికోత్సవం




**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 10:** మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ స్కూల్ 28వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఆర్ అండ్ బి సూపర్ ఇంటెండెంట్ గొల్లమందల రమేష్ హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ప్రైవేటు విద్యను అందించేందుకు సాయి ఎక్సెలెంట్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషిని అభినందించారు. ఆదాయ సంపాదన కోసం కార్పొరేట్ పాఠశాలను నెలకొల్పుతున్న ఈ రోజుల్లో పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు శ్రమించటం హర్షనీయమని అన్నారు. గత ఏడాది సాయి ఎక్సలెంట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 10 నవోదయ సీట్లు, 70 గురుకుల సీట్లు సాధించడం కూడా చాలా సంతోషమన్నారు. పాఠశాల విద్యార్థులు ఇంకా ముమ్ముందు మరెన్నో విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శారదా దేవి, ప్రైవేట్ పాఠశాలల కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ బండి లక్ష్మణ్, ఖమ్మం భవిష్య కళాశాల కరస్పాండెంట్ రామ్ రెడ్డి, డైరెక్టర్ బండి శ్రీలత, ప్రిన్సిపాల్ లత, లీడ్ మోటివేషన్ స్పీకర్ కిషోర్, పాఠశాల డైరెక్టర్లు హుస్సేన్, శివకుమారి, కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు అనిత, అశోక్, నభీన, దుర్గభవాని, సత్యవతి, రమేష్, విజయ, ఉదయభాను, పావని, సరిత, కళ్యాణి, ప్రశాంతి, భార్గవి, పద్మ, నందిని, అరుణ, స్వాతి, త్రివేణి, నవ్య, శిరీష, రిచిత, గంగయ్య, అరుణ, ప్రవళిక, రమాదేవి, శాంతమ్మ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు నేరం

### జూలూరుపాడు ఎస్ఐ బాదావత్ రవి




**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 10:** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు చేయడం నేరమని, ఇటువంటి పోస్టులు పెట్టిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని జూలూరుపాడు ఎస్ఐ బాదావత్ రవి బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సోషల్ మీడియా వాట్సప్, ఫేస్బుక్ వంటి ఇతర సామాజిక మాధ్యమాలలో పార్టీల గురించి గానీ, వ్యక్తుల గురించి గానీ చెడుగా ప్రచారం చేయడం, వ్యక్తిగత దూషణలకు పాల్పడటం, అట్టి పోస్ట్ చేసిన వ్యక్తిపై మరియు సంబంధిత గ్రూపు అడ్మిన్ పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలంలో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు తమ ప్రచారం కోసం ఉపయోగించే వాహనాలకు, లౌడ్ స్పీకర్లకు సంబంధిత అధికారుల వద్ద నుండి అనుమతులు తీసుకోని ఎడల చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికే ప్రచారం కోసం వాహన మరియు లౌడ్ స్పీకర్ల అనుమతులు పొందిన వారు ఎన్నికల కమిషన్ జారీ చేసినటువంటి నియమ నిబంధనలను పాటిస్తూ సమయపాలన పాటించాలని సూచించారు.




## పంచాయతీ పై ప్రత్యేక నిఘా...

**సమస్యాత్మక వ్యక్తుల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించాలి...**
**సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలి...**
**పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమీక్షించిన ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 10 ప్రభాతవార్త: కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసు అధికారులతో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమీక్ష సమావేశాన్ని బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఏర్పాటు చేసారు. కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్య ఆత్మక వ్యక్తులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పంచాయతీల వారీగా ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కునే విధంగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు విధులను నిర్వర్తించే అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నియమాలని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లను ప్రోలోపు పెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, 2టౌన్ సీఐ ప్రతాప్, జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రమణా రెడ్డి, రవి, రమాదేవి, జయసింహారెడ్డి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాస్‌పై అవగాహనా చాలా అవసరం

### సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ చిరంజీవి



**కొత్తగూడెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమార్థం కొత్తగూడెంలోని పర్సనల్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ కమీషనర్ అధ్యక్షతన ఖిప్రయాస్ఖి (ప్రాంప్ట్ రెసొల్యూషన్ ఫర్ అస్సురెడ్ యాక్సిస్ టు సోషల్ సెక్యూరిటీ) కార్యక్రమం నిర్వహించారు. కొత్తగూడెం రీజియన్ వారు కొత్తగూడెం ఏరియాలో పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సీఎంపిఎఫ్ క్లెయిమ్ సెటిల్మెంట్ చేసే సంబంధిత సిబ్బందితో ప్రయాస్ అనే కార్యక్రమం పై మీటింగ్ నిర్వహించి సికేర్ పోర్టల్ ద్వారా క్లైమ్ సెటిల్మెంట్ కు సంబంధించి వివిధ విషయాలను క్షుణ్ణంగా చర్చించి సీఎంపిఎఫ్ క్లెయిమ్స్ సెటిల్మెంట్ కొరకు సికేర్ పోర్టల్ లో సంబంధిత సింగరేణి సిబ్బంది అప్లోడ్ చేస్తున్నప్పుడు ఉత్పన్నమవుతున్న సమస్యలను ఈ కార్యక్రమంలో నివృత్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ చిరంజీవి మాట్లాడుతూ... ప్రయాస్ మీటింగ్ రెగ్యులర్ గా సింగరేణి పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు సంబంధిత సీఎంపిఎఫ్ సెటిల్మెంట్ చేసే సిబ్బందితో క్లెయిమ్స్ సెటిల్మెంట్ లను త్వరితగతిన పూర్తిచేయడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందులో భాగంగా బుధవారం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. అలాగే సీఎంపిఎఫ్ క్లెయిమ్ త్వరితగతిన సీకేర్ పోర్టల్ ద్వారా జీరో పెండెన్సీ తో సిఎంపీఎఫ్ క్లెయిమ్స్ ను సెటిల్మెంట్ చేస్తున్న కొత్తగూడెం ఏరియా మేనేజ్మెంట్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఎంపిఎఫ్ ఆఫీస్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఇతర సీఎంపిఎఫ్ సెటిల్మెంట్ సంబంధిత పర్సనల్ డిపార్ట్మెంట్ విభాగాల అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే పల్లెపోరు..







**తొలి దశ పంచాయతీ ఎన్నికలకు సర్వం**
**ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం**
**మధ్యాహ్నం రెండు గంటల నుంచి కౌంటింగ్...**
**సాయంత్రానికి ఫలితాలు**
**159 పంచాయతీల్లో 1510 పోలింగ్ కేంద్రాలు**
**పోలింగ్ కేంద్రాలకు చేరిన సిబ్బంది, సామాగ్రి**

**కొత్తగూడెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొలి విడత పల్లె పోరుకు రంగం సిద్ధమైంది... గురువారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్... సాయంత్రం లోపు ఫలితాలు వెల్లడించేందుకు సంబంధిత అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియడంతో బుధవారం జిల్లాలోని తొలి విడత ఎన్నికలు జరగనున్న అశ్వాపురం, భద్రాచలం, బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం, కరకగూడెం, మణుగూరు, పినపాక మండలాల్లో పంచాయతీ ఎన్నికల సిబ్బందికి సామాగ్రి పంపిణీ చేశారు. మొత్తం 159 పంచాయతీలు, 1436 వార్డులకు జరగనున్న ఎన్నికల కోసం 1510 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు.

### డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్...

ఈ మేరకు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు చర్ల మండలంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సామాగ్రి పంపిణి కేంద్రాన్ని జిల్లా అదరపు కలెక్టర్ వేణుగోపాల్ ఆకస్మికంగా సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే ఉన్నతాధికారులకు తెలియ జేయాలని సూచించారు.

### పోలింగ్ కేంద్రాలకు చేరిన సిబ్బంది...

ఎన్నికల ప్రక్రియల భాగంగా గురువారం ఉదయం పోలింగ్ ప్రారంభం ఉండడంతో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ సిబ్బంది మెటీరియల్తో తరలి వెళ్లారు బుధవారం రాత్రి కల్లా వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకుని సామాగ్రిని భద్రం చేసుకున్నారు రాత్రి అక్కడే బస చేసి ఉదయమే పోలింగ్ ఏర్పాట్లు చేయనున్నారు.

### పోలీసుల కట్టి బందోబస్తు

పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలు మేరకు పోలీస్ శాఖ గట్టి బందోబస్తు నిర్వహిస్తోంది పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎవరు ఎలాంటి గొడవలు అల్లర్లు సృష్టించకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రశాంత వాతావరణంలో ప్రజలు హక్కును వినియోగించుకునేలా ఇప్పటికే అధికారులు సూచనలు చేశారు. మేరకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి సూచనలు చేసినట్లు తెలుస్తోంది. పోలింగ్ ప్రక్రియ అనంతరం జరిగే కౌంటింగ్ ఆ తర్వాత ఫలితాలు వెల్లడి, ఫలితాల తర్వాత గెలిచిన అభ్యర్థుల సంబరాలు ఓడిపోయిన అభ్యర్థుల అనుషయులు ఏదైనా గొడవలకు పాల్పడకుండా ఉండేందుకు భారీగానే పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

# గెలుపెవరిది..!!

**మరో రెండు విడతలపై తొలి ఫలితాల ప్రభావం..**

**తారుమారు కానున్న పార్టీల లెక్కలు...**

కొత్తగూడెం డిసెంబర్ 10 ప్రభాతవార్త : పంచాయతీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉండి తొలి విడత ఎన్నికలు జరగనున్న పంచాయతీలో విస్తృత ప్రచారం నిర్వహించుకున్నారు ప్రచారపర్వం ముగిసింది ఎన్నికల పర్వం గురువారం ఉదయం ప్రారంభం కానుంది మధ్యాహ్న వరకు పోలింగ్ ఆ తర్వాత కౌంటింగ్ సాయంత్రంలోపు ఫలితాలు ఇవన్నీ బాగున్నాయి కానీ అసలు కథ ఇప్పుడే మొదలుకానిందని పలువురు చర్చించుకుంటున్నారు ఎందుకంటే తొలి విడుదల వచ్చే ఫలితాలు మిగిలిన రెండు మూడు విడుదలపై భారీ ప్రభావం చూపనున్నట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు పంచాయతీ ప్రజల తీర్పు ఏ పార్టీ వైపు ఉంది అనేది తొలి విడుదల స్పష్టం కానున్నట్లు అవగతమవుతోంది.

### తారుమారు కానున్న పార్టీల లెక్కలు...

ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీతోపాటు ప్రతిపక్ష పార్టీలు కచ్చితంగా తాము పంచాయతీ ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరవేస్తామని ప్రజల మద్దతు తమకే ఉందని చెప్పుకుంటూ ఓటర్లను కలిసి ప్రచారం చేసిన వారంతా ఎన్నికల వైపు ఆసక్తిగా చూస్తున్నట్లు తెలుస్తోంది ఎందుకంటే తొలి విడత పోలింగ్ జరిగిన తర్వాత వచ్చే ఫలితాలు కచ్చితంగా రెండు మూడు విడుదలపై పడనున్నట్లు తెలుస్తోంది ఎందుకంటే తొలివర్తలో ఎక్కువ స్థానాలు ఏ పార్టీ గెలుచుకుంటుందో రెండు మూడు స్థానాల్లో కూడా ప్రజలు వాటిని బెలూన్ వేసుకొని ఆ పార్టీలకే పట్టం కట్టేలా యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

### గెలుపు ఎవరిది...?

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన పంచాయతీ ఎన్నికల సమయంలో రాని వచ్చింది. ఈనెల 11న తొలి విడత 14న రెండవ విడత 17వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరగనున్నాయి అయితే మిగిలిన రెండు విడుదల కంటే తొలి విడతలో జరిగే ఎన్నికల ఫలితాలపైనే అందరి దృష్టి పడింది తొలి విడతలో ఏ పార్టీ ఎక్కువ స్థానాలు గెలుచుకుంటుంది అధికార పార్టీకే పట్టం కడతారా లేక ప్రజలు మార్పు కోరుకొని ఇతర పార్టీలను కూడా గెలిపించి తీరుతారా అనే యువచనలో ఉన్నారు ఏది ఏమైనా తొలి విడుదల వచ్చి ఎన్నికల ఫలితాలు పంచాయతీ ఎన్నికల లెక్కలు తారుమారు చేసి రాజకీయ పార్టీలకు చుక్కలు చూపించి ఇలా ఉంటాయా లేదా అభ్యర్థులు ఆశించిన మేరకు ప్రజలు ఓటు హక్కును వేసి గెలిపిస్తారా అనే విషయాలు తొలివిడత ఫలితాలపై ఆధారపడి ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

# ఏరియా వర్క్ షాప్‌లో వార్షిక రక్షణ పక్షోత్సవాలు...

**రుద్రంపూర్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ లో 56 వ అన్యువల్ సేఫ్టీ ఫోర్ట్ నైట్ 2025 కొత్తగూడెం ఏరియా లోని ఏరియా వర్క్ షాప్లో వార్షిక రక్షణ పక్షోత్స వముల కార్యక్రమాన్నీ నిర్వహించారు. కన్వీనర్ జీ.ఎం సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర్ రావు, ఏరియా జనరల్ మేనేజర్ యాక్టింగ్ ఎం వి.నరసింహారా వు, సూర్యనారాయణ రాజు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె.గట్టయ్య, ఏఎస్ఓ వెంకటేశ్వరరావు, 56వ వార్షిక రక్షణ పక్షోత్స వముల 2025 సేఫ్టీ ఇన్స్పెక్షన్ టీం సభ్యులు ఈ. కృష్ణారెడ్డి, జి. దామోదర్, డాక్టర్ కే.విజయ్ కుమార్, కే. సుధాకర్, జి. నాగ సాయి సందీప్, తో పాటు వర్క్ షాప్ హెచ్.ఓ.డి, క్రిస్టఫర్ డీజీఎం, బోడా శంకర్. టీ.అనిల్, ఏ.ఉపేందర్ బాబు, భరత్ చంద్ర సేఫ్టీ ఆఫీసర్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి ఎం. మధు కృష్ణ,లు వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు. వర్క్ షాప్ లో ఉన్న ఎలక్ట్రికల్ ఇండోర్, అవుట్ డోర్, ఫ్యాబ్రికేషన్ పంపు సెక్షన్, మిషన్ సెక్షన్ అన్ని సెక్షన్ల ఉద్యోగులను సేఫ్టీ కి సంబంధించి తీసుకుంటున్న ప్రికాషన్స్ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఇంటి నుండి వచ్చేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వర్క్ ప్రారంభించే ముందు పిపిఈ కిట్టు, ధరించి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ లో ప్రమాద నివారణ ప్రతిజ్ఞ ప్రతిరోజు చేయాలని, ఎస్.ఓ.పి, ఎస్.ఎం.పీ, ప్రతిరోజు ఆచరణలో ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది, అనంతరం వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన వారికి స్పాట్ గిఫ్ట్స్ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా వర్క్ షాప్ హెచ్ ఓ డి క్రిష్టఫర్, వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, వర్క్ షాప్ ఉద్యోగులందరు ఎన్. దామోదర్ రావును శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.







**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# అక్కడ "నారమ్మ ఇంటి చుట్టూనే" రాజకీయం ..

**కొత్తూరు సర్పంచ్ కోసం అన్నదమ్ములు పోటీ ..**
**వార్డుల్లో పోటీ పడుతున్న తల్లి, మరో కొడుకు, మనుమడు**








**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 10:** మండల పరిధిలోని కొత్తూరు గ్రామ పంచాయతీలో రాజకీయం రసవత్తరంగా మారింది. ఈ గ్రామ పంచాయతీలో కేవలం 893 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఏజెన్సీ ఏరియా కావడంతో ప్రస్తుతం జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల ప్రాతిపదికన సర్పంచ్ పదవి ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించబడింది. కొత్తూరు పంచాయతీలో సర్పంచ్ స్థానంతో పాటు 8 వార్డులకు ఎన్నిక జరుగుతోంది. కానీ నామినేషన్ల ఉపసంహారణ తర్వాత పోటీ పడుతున్న అభ్యర్థుల విషయం మాత్రం ఆసక్తిని కలిగిస్తోంది. గ్రామ పంచాయతీ ఎన్నిక రాజకీయం అదే గ్రామానికి చెందిన ఎస్టీ మహిళ అక్కుల నారమ్మ ఇంటి చుట్టూనే తిరుగుతుందని చెప్పవచ్చు. ఎందుకంటే ఆమెతోపాటు ముగ్గురు కొడుకులు, మనుమడు కూడా పంచాయతీ ఎన్నికల్లో పోటీ పడుతున్నారు. మరో ముఖ్య విషయం ఆమె ఇద్దరు కొడుకులు అంటే అన్నదమ్ములైన అక్కుల రాములు, అక్కుల నరసింహారావు ఇద్దరు సర్పంచ్ బరిలో నువ్వా, నేనా అంటూ రంగంలోకి దిగారు. వీరిద్దరితో పాటు తల్లి నారమ్మ, మరో కొడుకు చిన్న రాములు, మనుమడు రాజేష్ ముగ్గురు వార్డులకు పోటీ చేస్తున్నారు. ఎన్నికల్లో వీరిని బలపరుస్తున్న రాజకీయ నాయకులు సైతం సర్పంచ్ పదవిని సొంతం చేసుకునేందుకు రాజకీయ ఎత్తుగడలు వేస్తుండటంతో అన్నదమ్ముల మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్లు సాగనుంది. మొత్తం మీద ఒకే కుటుంబంలో తల్లితోపాటు కొడుకులు, మనవడు సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ పడుతుండటం అంతటా చర్చనీయాంశంగా మారింది.

# అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి.

**చిట్యాల, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే గంట సత్యనారాయణరావు కోరారు. ఈ మేరకు బుధవారం మండలంలోని లక్ష్మీపురం తండ, కొత్తపేట, ఒ డితల, జడల్ పేట, నైన్ పాక, చల్లగరిగ గ్రామాలలో డిసిసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ తో కలిసి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా గ్రామాలలో వార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనలో అద్భుతమైన పురోగతిని సాధించారని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల్లో సర్పంచ్ బరిలో ఉన్న అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఊపందుకున్న ప్రచారం

**ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థుల ప్రయత్నాలు.**
**రకరకాల మేనిఫెస్టో లతో ఇంటింటి ప్రచారం చేస్తున్న అభ్యర్థులు**
**. గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల కార్యచరణాలు**



ముదిగొండ ప్రభాతవార్త.

గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండటంతో గ్రామాల్లో రాజకీయ పరిణామాలు ఉత్కంఠ భరితంగా మారుతున్నాయి. బరిలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ఇంటింటికీ చేరుకుంటూ ఓటర్లపై హామీల వర్షం కురిపిస్తున్నారు. ఒకరి కంటే ఒకరు ఆకట్టుకునే మేనిఫెస్టోలు ప్రకటిస్తూ ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు.అంతేకాకుండా గెలుపు కోసం ప్రతీ పార్టీ అభ్యర్థులు రహస్య సమావేశాలు, వ్యూహారచనల్లో నిమగ్నమై ఉంటున్నారు. ఒక పార్టీకి చెందిన ఓటర్లను మరో పార్టీ నాయకులు సంప్రదించే చర్యలు కూడా చురుకుగా సాగుతున్నాయి. గ్రామాల్లో పోటీ పెరిగే కొద్దీ రాజకీయ పరిణామాలు కూడా మారుతున్నాయి. ఓటర్లు మాత్రం అభ్యర్థులను తమదైన శైలిలో పరిశీలిస్తున్నారు. ఇన్నాళ్లుగా గ్రామంలో సమస్యల పరిష్కారానికి దూరంగా ఉన్న నేతలు ఎన్నికలు వచ్చినప్పుడే"సేవ చేస్తాం.. అభివృద్ధి చేస్తాం.." అంటూ ఇంటింటికి తిరగడం గ్రామ ప్రజలు విడ్డూరంగా చూస్తున్నారు."గెలిచిన తర్వాత అభివృద్ధి ఏమీ చెయ్యకపోగా.. ఓటు వేసిన ఓటరినే నీవు ఊరికే ఓటు వేసావా అనేవారు కూడా లేకపోలేదు అనే గుసగుసలు పలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి.ఈసారి ప్రజలు చాలా స్పష్టంగా ఉన్నారు. ఎవరు ఎన్ని హామీలు ఇచ్చినా.. అభివృద్ధి పనులు చేసేవారిని, గ్రామ సమస్యలు నిజంగా పట్టించుకునే అభ్యర్థులకే ఓటు వెయ్యాలన్నట్టుగా ఓటర్లలో అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక సంస్థలు ప్రజలకు దగ్గరగా ఉండే పరిపాలనా వ్యవస్థ కావడంతో, ఈసారి గ్రామ ఓటర్లు మరింత జాగ్రత్తగా తమ నాయకులను ఎన్నుకునే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.




## పెద్దమండవ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా లంకెల కోటిరెడ్డి ఒక్కసారి సేవ చేసే అవకాశం ఇవ్వండి

గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా.

ముదిగొండ ప్రభాతవార్త.



పెద్దమండవ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున లంకెల కోటిరెడ్డి నీ గ్రామ శాఖ ప్రకటించింది. గ్రామ శాఖ నిర్ణయం మేరకు ఆయన గ్రామంలో ప్రచారాన్ని వేగవంతం చేశారు.ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఒకసారి సేవ చేసే అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని లంకెల కోటిరెడ్డి హామీ ఇచ్చారు. 14 వ తారీఖున జరగనున్న ఎలక్షన్ లో గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుపై తమ అమూల్యమైన ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు రేషన్ కార్డులు, పేదలకు ఉచిత బస్సు సదుపాయం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉచిత కరెంట్, కింటాకు రూ.500 బోనస్, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని తెలిపారు.సర్పంచ్ అభ్యర్థిగా లంకెలకోటిరెడ్డి నీ గెలిపిస్తే సంక్షేమంలో పెద్ద మండవ గ్రామాన్ని ముందంజలో ఉంచుతానని అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని లంకెల కోటిరెడ్డి అన్నారు.

# గ్రామాలలో విస్తృతంగా పర్యటించిన మల్లు నందిని

**- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు పిలుపు**
**ముదిగొండ ప్రభాతవార్త.**





ముదిగొండ మండలంలోని పంచాయతీ ఎన్నికల ప్రచార వేడి పెరిగిన నేపథ్యంలో, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని బుధవారం విస్తృతంగా పలు గ్రామాల్లో పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తూ, వారికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ప్రచార సభల్లో మల్లు నందిని మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం అత్యంత అవసరమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తూ ప్రజలకు చేరువవుతున్నారన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ వంటి పథకాలు చరిత్రలో నిలిచిపోయే సంక్షేమ పథకాలు అని ఆమె అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రజలను మోసం చేసిందని, పదేళ్లపాటు రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగిందని మల్లు నందిని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రెండేళ్లలోనే ప్రజా ప్రభుత్వంగా ప్రతి ఇంటికీ చేరిందని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు, గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## .మీకు నిరంతరం అందుబాటులో ఉండే వ్యక్తిని సేవ చేసే అవకాశం ఇవ్వండి.

ముదిగొండ ప్రభాతవార్త.



పెద్దమండవ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ సిపిఎం ( ఐ) పార్టీలు బలపరిచిన కోడె బాబు (నరసింహారావు) ను గ్రామ శాఖ ప్రకటించింది. గ్రామ శాఖ నిర్ణయం మేరకు కోడె బాబు గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేశారు.ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఒకసారి సేవ చేసే అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కోడె బాబు హామీ ఇచ్చారు. 14 వ తారీఖున జరగనున్న ఎలక్షన్ లో గ్రామ ప్రజలు కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మీలో ఒక్కడిగా గ్రామంలోనే ఉంటూ ప్రజల సమస్యలు తెలిసిన వాడిని ఒకసారి సర్పంచిగా ఆశీర్వదిస్తే సమస్యలన్నీ పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ప్రత్యర్థుల మోసపూరిత మాటలను నమ్మి మీ అమూల్యమైన ఓటును ఆగం కానివ్వకుండా కత్తెర గుర్తుపైనే ఓటు వేసి గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని ప్రచారంలో భాగంగా ఓటర్ల ఉద్దేశించి కోడె బాబు మాట్లాడారు. ఓటర్లు ఎవర్ని ఆశీర్వదిస్తారు అనేది వేచి చూడాల్సి ఉంది

# నేటి పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి

**పోలింగ్ కు కట్టుదిట్టమైన భద్రత:**
**ఎసిపిమధిర డిసెంబర్ 10 ప్రభాతవార్త**




తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న నియోజకవర్గంలోని 4 మండలాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఎర్రుపాలెం మధిర బోనకల్ చింతకాని మండలాల్లో మొత్తం 95 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను అన్ని పోలింగ్ స్టేషన్లో ఓటర్లు ఓటు హక్కువినియోగించుకునేందుకు వీలుగా చర్యలు చేపట్టడం జరిగిందని తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. మధిర పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాల ఆవరణలో పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలను ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు.

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద పోలీసు అధికారులు ఎన్నికలకు కేటాయించిన సిబ్బందితో బందోబస్తు విధివిధానాలపై ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు . పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు. పోలింగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వెళ్ళే మార్గాలలో వాహనాలు పార్కింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రప్పించుకోవాలన్నారు.కార్యక్రమంలో సిఐ రమేష్, ఎస్సై లక్ష్మి భార్గవి పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రత్యేక విజన్ తో పని చేస్తా

**అభ్యర్థిమనోహార్ రెడ్డి**
**మిర్యాలగూడ, డిసెంబర్ 10 ప్రభాతవార్త:.**

గ్రామాభివృద్దే లక్ష్యంగా అందరి సహకారంతో ప్రత్యేక విజన్ తో పనిచేస్తానని ఊట్లపల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మన్నెం మనోహర్ రెడ్డి అన్నారు. ఈనెల 14న నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మిర్యాలగూడ మండల ఊట్లపల్లి గ్రామంలో తాజా మాజీ కౌన్సిలర్లు దేశి రెడ్డి శేఖర్ రెడ్డి,ముదిరెడ్డి నర్సిరెడ్డి, 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి,పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కత్తెర గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు నీరాజనాలు పట్టి హారతి రేఖలతో బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో గ్రామంలో మౌలిక వసతులు కల్పనతో పాటు పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరువయ్యేలా చేస్తానన్నారు. తదితరులున్నారు. .

# సాయన్నను ఆదర్శంగా తీసుకోవాలి

**మిర్యాలగూడ, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన పండుగ సాయన్నను ముదిరాజ్ యువత ఆదర్శంగా తీసుకోవాలని బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. సాయన్న వర్ధంతి పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నిజాం కి వ్యతిరేకంగా ఒక దళాన్ని ఏర్పాటు చేసి భూములు పంచిన మహనీయుడు అన్నారు. సాయన్న జయంతి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. ట్యాంక్ బండ్ పై సాయన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ యువజన నాయకులు బంటు సైదులు, భాషం, శ్రీనివాస్, రవితేజ,గణేష్ ,శివ,వంశీ,ఎ^హరి,శంకర్,వ ఎని,శివతేజ, రవీందర్ వినయ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపెవరిది..!!

### మరో రెండు విడతలపై తొలి ఫలితాల ప్రభావం..

### తారుమారు కానున్న పార్టీల లెక్కలు

... కొత్తగూడెం డిసెంబర్ 10 ప్రభాతవార్త :

పంచాయతీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉండి తొలి విడత ఎన్నికలు జరగనున్న పంచాయతీలో విస్తృత ప్రచారం నిర్వహించుకున్నారు ప్రచారపర్వం ముగిసింది ఎన్నికల పర్వం గురువారం ఉదయం ప్రారంభం కానుంది మధ్యాహ్న వరకు పోలింగ్ ఆ తర్వాత కౌంటింగ్ సాయంత్రంలోపు ఫలితాలు ఇవన్నీ బాగున్నాయి కానీ అసలు కథ ఇప్పుడే మొదలుకానిందని పలువురు చర్చించుకుంటున్నారు ఎందుకంటే తొలి విడుదల వచ్చే ఫలితాలు మిగిలిన రెండు మూడు విడుదలపై భారీ ప్రభావం చూపనున్నట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు పంచాయతీ ప్రజల తీర్పు ఏ పార్టీ వైపు ఉంది అనేది తొలి విడుదల స్పష్టం కానున్నట్లు అవగతమవుతోంది. తారుమారు కానున్న పార్టీల లెక్కలు... ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీతోపాటు ప్రతిపక్ష పార్టీలు కచ్చితంగా తాము పంచాయతీ ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరవేస్తామని ప్రజల మద్దతు తమకే ఉందని చెప్పుకుంటూ ఓటర్లను కలిసి ప్రచారం చేసిన వారంతా ఎన్నికల వైపు ఆసక్తిగా చూస్తున్నట్లు తెలుస్తోంది ఎందుకంటే తొలి విడత పోలింగ్ జరిగిన తర్వాత వచ్చే ఫలితాలు కచ్చితంగా రెండు మూడు విడుదలపై పడనున్నట్లు తెలుస్తోంది ఎందుకంటే తొలివర్తలో ఎక్కువ స్థానాలు ఏ పార్టీ గెలుచుకుంటుందో రెండు మూడు స్థానాల్లో కూడా ప్రజలు వాటిని బెలూన్ వేసుకొని ఆ పార్టీలకే పట్టం కట్టేలా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. గెలుపు ఎవరిది...? ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన పంచాయతీ ఎన్నికల సమయంలో రాని వచ్చింది. ఈనెల 11న తొలి విడత 14న రెండవ విడత 17వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరగనున్నాయి అయితే మిగిలిన రెండు విడుదల కంటే తొలి విడతలో జరిగే ఎన్నికల ఫలితాలపైనే అందరి దృష్టి పడింది తొలి విడతలో ఏ పార్టీ ఎక్కువ స్థానాలు గెలుచుకుంటుంది అధికార పార్టీకే పట్టం కడతారా లేక ప్రజలు మార్పు కోరుకొని ఇతర పార్టీలను కూడా గెలిపించి తీరుతారా అనే యువచనలో ఉన్నారు ఏది ఏమైనా తొలి విడుదల వచ్చి ఎన్నికల ఫలితాలు పంచాయతీ ఎన్నికల లెక్కలు తారుమారు చేసి రాజకీయ పార్టీలకు చుక్కలు చూపించి ఇలా ఉంటాయా లేదా అభ్యర్థులు ఆశించిన మేరకు ప్రజలు ఓటు హక్కును వేసి గెలిపిస్తారా అనే విషయాలు తొలివిడత ఫలితాలపై ఆధారపడి ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

# నేడే తొలి విడత పల్లె పోరు

### గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### తొలి విడతలో 172 పంచాయతీ స్థానాలకు ఎన్నికలు

### బరిలో 488 మంది సర్పంచ్ అభ్యర్థులు

### ఉత్కంఠత రేపుతున్న ఎన్నికల పోరు

### ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్

ఖమ్మం డిసెంబర్ 10, ప్రభాత వార్త:

ఖమ్మం జిల్లా తొలి విడత ఎన్నికల పోరుకు సర్వం సిద్ధమైంది. నేటి ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఎన్నికలు జరగనున్నాయి. అనంతరం కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమై తుది ఫలితాలు వెల్లడి కానున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో స్థానికంగా ఉత్కంఠకు తెర లేపుతున్నాయి. నేడు ఎన్నికలు జరిగే పంచాయతీలు ఇవే : తొలి విడత 7 మండలాల్లోని 172 గ్రామపంచాయతీలో 488 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ పడుతుండగా, 1415 వార్డులకు గాను 3424 మంది వార్డు స్థానాలకు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. బోనకల్లు మండలంలో 21 గ్రామ సర్పంచు స్థానాలకు 47 మంది పోటీ పడుతుండగా, 197 వార్డులకు 427 మంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు. ఈ మండలంలో ఒక సర్పంచ్ స్థానం అయింది. చింతకాని మండలంలో 24 గ్రామ పంచాయతీలకు జరిగే ఎన్నికలకు 66 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 206 వార్డు స్థానాలకు గాను 507 మంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు. ఈ మండలంలో 2 సర్పంచి స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. గుణిజర్ల మండలంలో 27 గ్రామపంచాయతీ స్థానాలకు ఎన్నికల జరుగుతుండగా 73 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో నిలిచారు. 219 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా ఈ పోటీల్లో 524 మంది ఎన్నికల బరిలో నిలిచారు. మధిర మండలంలో 25 గ్రామస్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా 67 మంది సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. అదేవిధంగా 204 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా 468 మంది వార్డు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈ మండలంలో ఇప్పటికే రెండు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. రఘునాథపాలెం మండలంలో ఐదు సర్పంచ్ స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం కాక మరో 32 సర్పంచ్ స్థానాలకు 111 మంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు. 257 వార్డు స్థానాలకు 640 మంది పోటీల్లో నిలిచారు. వైరా మండలంలో ఇప్పటికే నాలుగు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా, మరో 18 గ్రామ పంచాయతీలకు జరిగే ఎన్నికలలో 54 మంది సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. 156 వార్డు స్థానాలకు జరిగే ఎన్నికలలో 392 మంది పోటీ పడుతున్నారు. ఎర్రుపాలెం మండలంలో ఆరు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా, 25 గ్రామపంచాయతీలకు జరిగే ఎన్నికలలో 70 మంది సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఈ మండలంలోని 176 వార్డు స్థానాలకు జరిగే ఎన్నికల పోరులో 466 మంది అభ్యర్థులు తమ భవితవ్యం నేడు తేలనుంది. తొలి విడత లో మొత్తం ఏడు మండలాలలో 192 గ్రామాల్లో ఉండగా ఇప్పటికే 20 గ్రామాలుఏకగ్రీవంగా నిలిచాయి. 172 గ్రామాలకు జరిగే ఎన్నికల్లో 488 సర్పంచ్ అభ్యర్థులు పోటీలో నిలిచారు. 1415 వార్డులలో 3424 మంది అభ్యర్థులు వాటి స్థానాల్లో ఎన్నికల బరిలో నిలిచారు. గ్రామాల్లో గత కొన్ని రోజులుగా కొనసాగిన ప్రచారం హోరాహోరీగా సాగింది. అభ్యర్థుల దూకుడు, పార్టీల అంతర్గత రాజకీయాలు ఇవన్నీ కలిసి నేడు జరిగే పంచాయతీ ఎన్నికలను మరింత ప్రతిష్టాత్మకంగా మార్చాయి. ఎన్నికల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాలు ఉదయం 7 గంటలకు తెరుచుకోనున్నాయి. భద్రత కోసం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో నియంత్రణ గదులు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేశారు. భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంఖమ్మం జిల్లాలో మొత్తం పోలింగ్ బూత్‌లకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాల్లో పొత్తుల రాజకీయాలు, స్థానిక విభేదాలు, వర్గ పోట్లాటలు ఉండటంతో ఏ చిన్న ఉద్రిక్తత కూడా పెద్ద సమస్యగా మారే అవకాశం ఉందని అధికారులు జాగ్రత్తపడుతున్నారు. ఎన్నికలు శాంతి భద్రతలు భంగం కలగకుండా పోలీస్ బలగాలు గ్రామాలలో పెద్ద ఎత్తున మొహరించాయి. మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్సులు, ప్రత్యేక ర్యాపిడ్ యాక్షన్ టీంలను సిద్ధంగా ఉంచారు. గ్రామాల్లో ఉత్కంగ్రామ పంచాయతీ ఎన్నికలు పల్లె ప్రజలకు ఎప్పుడూ ప్రత్యేకమే. గ్రామ అభివృద్ధి, పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారం అన్నీ పంచాయతీనే ఆధారపడటం వల్ల ప్రజలు ఓటు వేయడాన్ని తమ వ్యక్తిగత బాధ్యతగా భావిస్తారు. దీంతో, ఖమ్మం జిల్లాలోని చాలా గ్రామాల్లో పోలింగ్ శాతం అధికంగా ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉదయాన్నే పొలాలకు వెళ్లే వారు కూడా ముందుగా తన ఓటు వేసి వెళ్దామనే ఉద్దేశంతో సిద్ధమై ఉన్నారు. పెద్దలు, యువకులు, మహిళలు అందరిలోనూ ఎన్నికల రోజు ఒక పండగలా కనిపిస్తోంది. అభ్యర్థుల ఆందోళన చివరి నిమిషం ప్రయత్నాలుఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థులు మాత్రం తమ తమ ఇళ్ల వద్ద, గ్రామ వీధుల్లో నిలబడి ఓటర్లకు పలకరింపులు చేస్తూ చివరి నిమిషపు హడావుడి చేయనున్నారు. ఓటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి మద్దతు ఇవ్వాలన్ని అభ్యర్థిస్తున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, షెడ్లు, వీల్‌చైర్ సౌకర్యాలు, ప్రత్యేక లైన్లు వంటి అన్ని ప్రాథమిక సదుపాయాలు కల్పించారు. క్యూ లైన్లు, బూత్‌లలో సింగిల్ ఎంట్రీఎగ్జిట్ మార్గాలు, సీసీటీవీ పర్యవేక్షణ ఏర్పాట్లు ప్రతీ బూత్‌లో అమల్లోకి తెచ్చారు. ముసలివారు, దివ్యాంగులకు ప్రత్యేక సహాయక బృందాలు ఏర్పాటయ్యాయి. ఖమ్మం జిల్లాలో ఎన్నికల హోరాహోరీఖమ్మంలో కొన్ని పంచాయతీలు ఈసారి విశేషంగా గుర్తింపు పొందాయి. గ్రామాల్లో వర్గాల మధ్య పోటీ ఎక్కువగా ఉండటం, ప్రతిష్టాత్మకం కానున్నాయి. ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగులు ఉన్నాయి అభ్యర్థుల మధ్య పోటీ హోరా హోరీగా తలపడనున్నారు. కాంగ్రెస్ అధికార పార్టీ, బి ఆర్ ఎస్, సిపిఐ ,సిపిఎం, బిజెపి, న్యూ డెమోక్రసీ ఇతర స్వతంత్ర అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పొత్తులు విచిత్రాలుగా మారాయి. ఖమ్మం జిల్లాలో ఈసారి అనేక గ్రామాల్లో పోటీ గట్టి కావడంతో, ఓటర్ల ఒక్కో ఓటు కీలకమవుతుంది. ప్రజలు తమ గ్రామాభివృద్ధి దృష్టిలో పెట్టుకుని ఓటు వేసే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. నేడే జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఖమ్మం జిల్లాకు అత్యంత కీలకం. గ్రామీణ ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఈ ఎన్నికలను శాంతియుతం, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. ప్రజల ఉత్సాహం, అభ్యర్థుల విశ్వాసం, అధికారుల ఏర్పాట్లు, ఇవన్నీ కలిపి మొత్తం జిల్లా ఎన్నికల రంగంలో ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. గ్రామ ప్రజల ఆశలు నెరవేర్చే నాయకులు ఎవరో అనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంచారు. సాయంత్రం ఫలితాలు వెల్లడి అవుతున్న తరుణంలో ఎటువంటి ర్యాలీలకు సభలు, సమావేశాలకు అనుమతులు లేవు. ఎటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడకుండా స్నేహ భావంతో ప్రతి ఒక్కరూ కలిసి ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా అవసరం. ఈరోజు ఎన్నికలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి. గొడవలకు వెళితే అవి కక్షలకు తావిస్తాయి. అటువంటి అంశాలకు వెళ్లకుండా కుటుంబ సభ్యులతో ఎల్లకాలం కలిసి ఉండేవిధంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని స్నేహభావంతో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కాంగ్రెస్ అభ్యర్థి కేస్లీ ను ఆశీర్వదించండి

### ఎన్నికల ప్రచారంలో ఎంపీ రామ సహాయం



రుద్రంపూర్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ తరఫున బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రుద్రపూర్ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి బానోత్ కేస్లీ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని ఎంపీ



మాట్లాడుతూ... టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఆ లోటును పూడుస్తూ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించడంలో సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నామని చెబుతూ అప్పుల ఊబిలో నిలబెట్టిన గులాబీ పార్టీకి గత ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, ఈసారి పంచాయతీ ఎన్నికల్లో కూడా ఓట్ల ద్వారా టిఆర్ఎస్ కు గట్టి సమాధానం ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోండి... పంచాయతీలను సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించుకోండి... అని అన్నారు. హస్తం పార్టీ మద్దతుతో బరిలో ఉన్న అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీలోని నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక బడ్జెట్ను కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోనేరు సత్యనారాయణ చిన్ని , గోపాల్ రావు, వీరబాబు , జనార్దన్ రెడ్డి, ఆకునూరి కనకరాజు , పరమేశ్, నిమ్మల రాజు, గుమ్మడి శ్రీను, నిమ్మల సాగర్, శివరాం, రాజ్యలక్ష్మి ఇతర నాయకులు పంచాయతీలు తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు.

## బానోత్ అనూషను గెలిపించండి...

### ఎన్నికల ప్రచారంలో ఎంపీ రఘురాంరెడ్డి

రుద్రంపూర్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న గౌతపూర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ అనూషను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కోరారు. బుధవారం రాత్రి గౌతంపుర్ పంచాయతీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ఓటర్లను కలుసుకొని మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి పంచాయతీ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నారని పంచాయతీలకు ప్రత్యేక నిధులను కూడా కేటాయించనున్నారు. పంచాయతీలో మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ నాయకులను గెలిపించాలని కోరారు. ఓటర్లు ఎంతో విజ్ఞప్తి ఆలోచిస్తారని అది గత ఎన్నికల్లో రుజువైందని అందుకే కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో ఉందని అన్నారు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలను వాగ్దానాలు నెరవేర్చుకుంటున్నామని అన్నారు.

## వెంకట్రామపురం గ్రామసర్పంచ్ రామిరెడ్డి ఏకగ్రీవం

మేళ్ళచెరువు డిసెంబర్10ప్రభాతవార్త:

మండలంలోని వెంకట్రామాపురం గ్రామ సర్పంచ్గా బేతా రామిరెడ్డి, ఉపసర్పంచ్గా షేక్ కరీంసాహేబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వార్డుసభ్యులుగా 1వ వార్డు చిన్నపంగు సురేశ్, 2 చింతకుంట్ల లక్ష్మారెడ్డి, 3 బేతా వెంకటరెడ్డి, 4 షేక్ నాగుల్మీరా, 5 షేక్ జోరోబీ, 6 షేక్ ఖాసిందీ, 7 షేక్ కరీంసాహేబ్, 8 కలసాని కళావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు: అడిషనల్ డీసీపీ లా అర్డర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

గురువారం జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు రఘునాథపాలెం మండలం గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ బందోబస్తు, రూట్ మొబైల్ బందోబస్త్, పోలింగ్ స్టేషన్ బందోబస్త్ సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్



డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం లేకుండా ఏర్పాటు చేసిన బందోబస్త్ నేపథ్యంలో పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాద్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ఎన్నికల బందోబస్త్ ను విజయవంతం చేయాలని సూచించారు. శాంతి భద్రతల దృశ్య ఎన్నికల ఫలితాలు వెల్లడించిన అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. గ్రామాలలో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు

# 20న టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ

### మామిడి సోమయ్యకు టీడబ్ల్యూజేఎఫ్ తో సంబంధం లేదు
### ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, శ్రీనివాసరెడ్డి, ఖదీర్

ఖమ్మం, డిసెంబర్10, ప్రభాత వార్త:

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మహాసభలు ఈనెల 20వ తేదీన ఖమ్మంలో నిర్వహించనున్నట్లు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరెడ్డి, స్టేట్ అడ్ హక్ కమిటీ సభ్యులు సయ్యద్ ఖదీర్ వెల్లడించారు. ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ, ఆహ్వానితుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాకు చెందిన జర్నలిస్టులతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులు, ఆయా



రంగాల ప్రముఖులు, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులను ఈ మహాసభలకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టు మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్త అక్రిడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి, కొత్త కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులు ఎవ్వరికీ అన్యాయం జరగకుండా చూడాలన్నారు. ప్రత్యేక పాలసీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. మామిడి సోమయ్యకు టీడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ స్పష్టం చేశారు. సంఘం వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన సోమయ్య ను సంఘం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ రాష్ట్ర కార్యవర్గం, జనరల్ బాడీ తీర్మానం చేసిందని గుర్తు చేశారు. ఉనికి కోసమే ఆయన జిల్లాల్లో తిరుగుతూ జర్నలిస్టులను గందరగోళ పరుస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణ, కోటి శివారెడ్డి, దువ్వా సాగర్, కూరాకుల గోపీ, మానుకొండ రవికిరణ్, ఆవుల శ్రీనివాస్, షేక్ జానీపాష, కొత్త యాకేష్, మధుశ్రీ, దేవేందర్, కరుణాకర్ రెడ్డి, షకీల్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇమ్యూనైజేషన్ 100 శాతం పూర్తి చేయాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు ఖానాపురం పల్లే దవాఖానా ఆకస్మిక తనిఖీ

ఖమ్మం వైద్య విభాగం, డిసెంబర్ 10(ప్రభాత వార్త)

ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉన్న సిబ్బంది ఇమ్మ్యూనైజేషన్ పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామరావు అన్నారు.ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖానాపురం ఆరోగ్య కేంద్రన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం తల్లుల చేతుల్లో వున్న మాతా శిశు సంరక్షణ కార్డు పరిశీలించి డ్యూ డేట్ అడిగి తెలుసున్నారు. పిల్లలకు ఇస్తున్న టీకాలు,వాటి ద్వారా నివారించే వ్యాధుల వివరాలు తెలుసా, ఎవరైనా చెప్తారా అని ప్రశ్నించారు. పిల్లలకు ఏ ఏ వ్యాక్సిన్లు ఇచ్చారు,



వాటి ద్వారా నివారించే వ్యాధులు ఏ.ఎన్.ఎం. ను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకోవాలన్నారు.ఈ కార్డు మీ వద్దనే వుంటుంది కాబట్టి ఒక్కొక్క పేజీ తిరిగేసి అందులోని విషయాలను చదివి అర్థం చేసుకోవాలని, గర్భిణీ మహిళా మొదటిసారి ఏ.ఎన్.ఎం.ను కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకొని డి.టి. డోస్ తీసుకున్నప్పుడు మీకు ఎం.సి.పి.కార్డు ఇస్తారని, అప్పటి నుండి ప్రసవం అయ్యాకా పుట్టిన పిల్లలు 5 సంవత్సరాల వయసు వచ్చేవరకు ఇచ్చే టీకాల వివరాలు అన్నీ అందులో నమోదు చేస్తామని, మాతా శిశు సంరక్షణ కార్డ్ తో పిల్లలకు భవిష్యత్తులో అనేక ఉపయోగాలు కూడా ఉంటాయని , ఏ.ఎన్.ఎం. లు పిల్లలకు టీకాలు ఇస్తున్నప్పుడు చాలా జాగ్రత్తగా వుండాలని, ప్రతీది కార్డు లో తమవద్ద వున్న రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని, ఆశ కార్యకర్త ఏ.ఎన్.ఎం. కు ఇమ్యూనైజేషన్ లో సహకరించాలని తెలిపారు. డాక్టర్ కూడా టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయాలనీ తెలిపారు. వాయిల్ పై వున్న వి.వి.ఎం. ను, వాక్సిన్ క్యారియర్ ను,ఐస్ ప్యాక్ లను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, రిజిస్టర్లు, రికార్డులు వెంటవెంటనే ఆన్లైన్, ఆఫ్లైన్ లో కూడా పూర్తిచేయాలనీ, ఇమ్యూనైజేషన్ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు.


### ఇమ్యూనైజేషన్ 100 శాతం పూర్తి చేయాలి
### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు ఖానాపురం పల్లే దవాఖానా ఆకస్మిక తనిఖీ

ఖమ్మం వైద్య విభాగం, డిసెంబర్ 10(ప్రభాత వార్త)

ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉన్న సిబ్బంది ఇమ్మ్యూనైజేషన్ పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామరావు అన్నారు.ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖానాపురం ఆరోగ్య కేంద్రన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం తల్లుల చేతుల్లో వున్న మాతా శిశు సంరక్షణ కార్డు పరిశీలించి డ్యూ డేట్ అడిగి తెలుసున్నారు. పిల్లలకు ఇస్తున్న టీకాలు,వాటి ద్వారా నివారించే వ్యాధుల వివరాలు తెలుసా, ఎవరైనా చెప్తారా అని ప్రశ్నించారు. పిల్లలకు ఏ ఏ వ్యాక్సిన్లు ఇచ్చారు, వాటి ద్వారా నివారించే వ్యాధులు ఏ.ఎన్.ఎం. ను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకోవాలన్నారు.ఈ కార్డు మీ వద్దనే వుంటుంది కాబట్టి ఒక్కొక్క పేజీ తిరిగేసి అందులోని విషయాలను చదివి అర్థం చేసుకోవాలని, గర్భిణీ మహిళా మొదటిసారి ఏ.ఎన్.ఎం.ను కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకొని డి.టి. డోస్ తీసుకున్నప్పుడు మీకు ఎం.సి.పి.కార్డు ఇస్తారని, అప్పటి నుండి ప్రసవం అయ్యాకా పుట్టిన పిల్లలు 5 సంవత్సరాల వయసు వచ్చేవరకు ఇచ్చే టీకాల వివరాలు అన్నీ అందులో నమోదు చేస్తామని, మాతా శిశు సంరక్షణ






### ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలి: అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామాన్నుజ.



ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియ ముగిసే వరకు పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు



చింతకాని, బోనకల్ మండలాల ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది యొక్క విధివిధానాలపై ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..ఎన్నికల భద్రత అనేది సమష్టి బాధ్యతని, ఎన్నికలను విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ.. ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ఈ సందర్భంగా వివరించారు.




కార్డ్ తో పిల్లలకు భవిష్యత్తులో అనేక ఉపయోగాలు కూడా ఉంటాయని , ఏ.ఎన్.ఎం. లు పిల్లలకు టీకాలు ఇస్తున్నప్పుడు చాలా జాగ్రత్తగా వుండాలని, ప్రతీది కార్డు లో తమవద్ద వున్న రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని, ఆశ కార్యకర్త ఏ.ఎన్.ఎం. కు ఇమ్యూనైజేషన్ లో సహకరించాలని తెలిపారు. డాక్టర్ కూడా టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయాలనీ తెలిపారు. వాయిల్ పై వున్న వి.వి.ఎం. ను, వాక్సిన్ క్యారియర్ ను,ఐస్ ప్యాక్ లను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, రిజిస్టర్లు, రికార్డులు వెంటవెంటనే ఆన్లైన్, ఆఫ్లైన్ లో కూడా పూర్తిచేయాలనీ, ఇమ్యూనైజేషన్ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు.

# నేడు పోలింగ్ కు సర్వం సిద్ధం

అన్ని ఏర్పాట్లను పూర్తిచేసిన అధికారులు

ఓటు హక్కును వినియోగించుకోనున్న 36,480మంది ఓటర్లు

ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా అధికారులు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 10:



మణుగూరు మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల తొలి దశ పోలింగ్ 14 గ్రామపంచాయతీలో గురువారం నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. ఆ తర్వాతే వెంటనే ఉపసర్పంచ్ ని ఎన్నుకుంటారు. ఈ ఎన్నికల



నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. మణుగూరు జడ్పీ కో ఎడ్యుకేషన్ హై స్కూల్ నందు ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద బుధవారం ఎన్నికల సిబ్బందికి బ్యాలెట్ పేపర్లు, బాక్సులు అందజేసి ప్రత్యేక బస్సులలో ఆయా గ్రామాల్లో ని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. మణుగూరు మండలంలో 14 పంచాయతీల్లో 36వేల 480 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు ఇందుకోసం 148 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు 468 మంది పోలింగ్ విధులు నిర్వహిస్తారని, మణుగూరు ఎంపీడీవో, జిల్లా ఎన్నికల సహాయ అధికారి టి శ్రీనివాసరావు తెలిపారు. అడిషనల్ కలెక్టర్( స్థానిక సంస్థలు)విద్యాచందన, ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలం పరిశీలించారు.

# స్థానిక పోరుకు రంగం సిద్ధం

ప్రధాన పోటీలలో నిలిచిన కాంగ్రెస్,టిఆర్ఎస్

ఓటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

పినపాక,ప్రభాత వార్త,డిసెంబర్ 10.

స్థానిక ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి విడతలో నేడు నిర్వహించనున్న ఎన్నికలకు అధికారి యంత్రాంగం పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీస్ శాఖ అధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా ఎలాంటి ఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందిని నియమించడం జరిగింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల విధులు నిర్వహించనున్న పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని అందించేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లను జిల్లా ఎన్నికల పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ బుధవారం పరిశీలించారు. స్థానిక ఎన్నికలలో భాగంగా గ్రామపంచాయతీ స్థాయిలో ప్రధాన పోటీ దారులుగా కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు పోటీగా నిలిచారు. మొత్తం 23 గ్రామపంచాయతీలో పాత రెడ్డిపాలెం కృష్ణాపురం



జగ్గారం పంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మొత్తం 202 వార్డులకు 589 అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అదేవిధంగా 20 సర్పంచ్ స్థానాలకు 59 మంది అభ్యర్థులు పోటీలలో ఉన్నారు. కొండలూగా పంగా జరిగే స్థానిక సర్పంచ్ వార్డు మెంబర్ల ఓటింగ్ ప్రక్రియలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది. స్థానిక ఈ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఎస్ఐ సురేష్ ఎంపీడీవో సంకీర్త్ స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# పని ప్రదేశంలో రక్షణ ముఖ్యం

మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్10:




పని ప్రదేశంలో రక్షణ ముఖ్యం అనిసింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా జిఎం దుర్గం రాంచదర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీకే ఓసి-2 లో నిర్వహించిన 56వ రక్షణ పక్షోత్స వాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఉద్యోగి స్వీయ రక్షణతో పాటు తోటి ఉద్యోగుల భద్రతకూ బాధ్యత వహించాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సెల్ఫోన్ డ్రైవింగ్ పూర్తిగా మానుకోవాలన్నారు. ఎల్లప్పుడూ అప్రమత్తతతో రక్షణ ప్రమాణా లను పాటించాలని సూచించారు. సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ (ఎస్ ఎంపీ), స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్లు (ఎస్ఓపీ) ప్రకారం వ్యవహరించడం వల్ల ప్రమాద రహిత సింగరేణి సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం రక్షణ కమిటీ కన్వీనర్ సీహెచ్ వెంకటరమణ మాట్లాడుతూ రక్షణ ఇంటినుంచే ప్రారంభమవుతుందన్నారు.తెలిసిన రక్షణ నియమాలను ఆచరణలో పెట్టడమే నిజమైన శిక్షణ అని అన్నారు. తొలుత భారీ యంత్రాల నిర్వహణలో ఉండే ప్రమాదాల నివారణపై డ్రైవర్లు, ఆపరేటర్లకు ఆయన పలు సూచనలు చేసిరక్షణకు సంబంధించిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పిన కార్మికులను బహుమతులతో ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి యం. శ్రీరమేష్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి వై. రాంగోపాల్ , ఐఎన్టియూసీ వైస్ ప్రెసిడెంట్ వత్సవాయి కృష్ణంరాజు , ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు వి. మదన్ నాయక్, ఏరియా ఎస్ వో టూ జీ బి. శ్రీనివాసాచారి , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డి. వెంకట రామారావు , ఏజిఎం(ఐ ఈ డి) సిఎచ్ రాంబాబు , ఇన్ఛార్జ్ ఏరియా ఇంజనీర్ జె. వీరభద్రుడు , రక్షణ కమిటీ బృందం సభ్యులు కె. వెంకటేశ్వ రెడ్డి, ఎస్. ప్రవీణ్ కుమార్ , ఎస్. నర్సింగ రావు , ఎ. భాస్కర్ రావు, డాక్టర్ టి. సురేష్ , యం. సాంబయ్య , పి.వి. సత్య కిరణ్ , యం. వెంకట రత్నం, ప్రాజెక్ట్ మేనేజర్ సౌరబ్ సుమన్ , సేఫ్టీ అధికారి యం. లింగ బాబు, సంక్షేమ అధికారి వంశీ కృష్ణ , పిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు, ఇతర అధి కారులు, కార్మికులు, సూపర్వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రక్షణ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణ

మాజీ సింగరేణి కార్మికుడు యస్.డి. నాసర్ పాషా రచన, దర్శకత్వంలో సింగరేణి కళాకారులు ప్రదర్శించిన రక్షణ సందేశం నాటిక అందర్నీ ఆకట్టుకుంది.విద్యుత్ ప్రమాదానికి గురైన వ్యక్తిని సీపీఆర్ ద్వారా ప్రాణాలు రక్షించే విధానాన్ని డాక్టర్ తాళ్లూరి సురేష్ పర్యవేక్షణలో కార్మికుడు అనిల్ అద్భుతంగా ప్రదర్శించారు. రక్షణ పక్షోత్స వాల సందర్భంగా పీకే ఓసి యాజమాన్యం నిర్వహించిన వృత్తి నైపుణ్య పోటీల్లో విజయం సాధించిన కార్మికులకు, నాటిక కళాకారులకు, గాయకులకు, ఆర్కెస్ట్రా సభ్యులకు వేదికపైనే బహుమతులు అందజేసి అందరూ కలిసి సామూహిక రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు.




## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 10:




లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో బుధవారం మండలం లోని సంతోష్ నగర్ బాలవెలుగు పాఠశాలలోని పిల్లలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్ బేతంపర్ల వెంకటేశ్వరరావు వారి మిత్రుడు మైలవరం నివాసి మారెమళ్ళ నాగేశ్వరరావుల సంయుక్తంగా రూ. 20వేలు విలువ గల దుప్పట్లను అదే విధంగా గుట్ట మల్లారం గ్రామంలోని శేషాచలం గోశాలకు రూ. 10వేలు విలువ గల ట్రాక్టర్ గడ్డిని వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ పి. హరిబాబు, ఎం. నాగేశ్వరావు , జి రమేష్ , కే చంద్రమోహన్, డాక్టర్ డి.సమ్మయ్య, వి నాగేశ్వరరావు, సెక్రెటరీ ఎం.శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అప్రమత్తంగా ఉండాలి

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించు కోవాలి

మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడి

మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 10:

ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పోలీస్ అధికారులు,సిబ్బంది, అప్రమత్తంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి అన్నారు అన్నారు. ఆయన బుధవారం మణుగూరులో గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి దశ పోలింగ్ లో భాగం గా పోలీసు అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీ సంఘటన జరగకుండా పటిష్టమైన భద్రత నిర్వహించాలన్నారు. సిబ్బంది పోలింగ్ స్టేషన్ దాటి వెళ్ళవద్దు అని, ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే సంప్రదించాలన్నారు. ఈ క్రమంలో పలు రాజకీయ నాయకులు క ర్యాలీలు ప్రదర్శన నిర్వహిస్తే చర్యలు తప్పు అని హెచ్చరించారు. ఓటర్లు నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మణుగూరు సీ ఐ పాటి నాగ బాబు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు. కట్టుదిట్టమైన భద్రతా చర్యలు. గ్రామపంచాయతీ ఎన్నికల తొలి దశ పోలింగ్ నేపథ్యంలో అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం మండలాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లు చేసినట్లు, ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవడానికి పోలీసులు పూర్తి రక్షణ కల్పిస్తారని మణుగూరు డీ ఎస్పీ వి. రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన బుధవారం ప్రత్యేకంగా ప్రభాతవార్తతో మాట్లాడారు.మణుగూరు మణుగూరు సబ్ డివిజన్ లో 77 గ్రామ పంచాయతీలలో 694 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల వద్ద ఒక డిఎస్పి, ఏడుగురు సీఐలు,16 మంది ఎస్సైల తో పాటు మొత్తం 530 మంది సిబ్బందితో ప్రత్యేకంగా ఎన్నికల బందోబస్తు నిర్వహిస్తున్నట్లు అన్ని గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు 35 రూట్స్ లో స్ట్రైకింగ్ ఫోర్స్ పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు, 112 లోకేషన్లలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాలు 40 గుర్తించినట్లు అన్నింటి వద్ద పూర్తి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



# ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి

**ఇల్లందు, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా జరిగేలా సహకరించాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను కోరారు. బుధవారం మండలంలోని బాలాజీ నగర్ పంచాయతీలో అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలన్నారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా సాగుతాయని పేర్కొన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని కోరారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని స్పష్టం చేశారు. అభ్యర్థులందరూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు జరుపుకోవాలని, ఎక్కడ శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసుల సూచనలను పాటించాలని కోరారు. ముఖ్యంగా సెక్షన్



163 బిఎన్ఎస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు, సమావేశాలకు గాని అనుమతి లేదని, గమనించి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎస్ హెచ్ ఓ తాటిపాముల సురేష్, ఎస్సై హసీనా, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పార్టీ సంక్షేమ పథకాల వల్లనే కాంగ్రెస్ లో చేరికలు

**ఇల్లందు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

:కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని మాజీ వైస్ ఎంపీపీ మండల రాము అన్నారు. బుధవారం మాజీ యంపిటీసి పాయం కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని సిఎస్పి బస్తి గ్రామ పంచాయితీకి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. సిఎస్పి బస్తి గ్రామ పంచాయితి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మోకాళ్ళ లావణ్య గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మడుగు సాంబమూర్తి,



నాయకులు కుడితి శ్రీను, నర్సింహా, బత్తుల ఎబు, యండి ఘణి, యాకూబ్ ఖాన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన పాల్వంచ వైద్య సిబ్బంది

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**





జిల్లా మెడికల్ వైద్యశాలలో కూడా సాధ్యం కానీ శస్త్ర చికిత్స ను పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో చేసి అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు. ప్రాణా పాయ స్థితిలో ఉన్న వ్యక్తికి మళ్ళీ పునర్జన్మ ను అందించారు. కొత్తగూడెం గణేష్ టెంపుల్ ఏరియాలోని నూడుల్స్ పాయింట్ లో మాస్టర్ గా పనిచేసే వెస్ట్ బెంగాల్ కు చెందిన బిశాల్ తమంగ్ గొంతు కోసుకుని ఆత్మహత్యా యత్నం చేసారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అత్యవసర చికిత్స నిమిత్తం కోసం వరంగల్ ఎంజీఎం కు వెళ్లాలని కొత్తగూడెం జిల్లా ఆసుపత్రి వైద్యులు సూచించారు. బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సమన్వయ అధికారి డాక్టర్ జి .రవిబాబు తక్షణమే పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ ఉన్న వైద్య సిబ్బందిని చరవాణి ద్వారా ఆపరేషన్ కు ఏర్పాట్లు చేయించారు. ఈ విషయం తెలుసుకున్న పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి శస్త్ర చికిత్సల విభాగం డాక్టర్లు, సిబ్బంది తక్షణమే చేరుకొని రెండు గంటల శ్రమించి వ్యక్తి ప్రాణాలు కాపాడారు. ఈ శస్త్ర చికిత్స ను విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ జి .రవిబాబు, డాక్టర్ సోమరాజు దొర (జనరల్ సర్జన్), డాక్టర్ రామ్ రాంప్రసాద్, డాక్టర్ ప్రసాద్ (మత్తు వైద్య నిపుణులు), ఆపరేషన్ థియేటర్స్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా...

### నందా తండా పంచాయతీని నంబర్ వన్ గా తీర్చిదిద్దుతా..

### పంచాయతీలో బలరాం విస్తృత ప్రచారం

**చుంచుపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికల్లో ఈసారి ఒక్క అవకాశం ఇవ్వాలని, ప్రజలు ఓట్లతో ఆశీర్వదించండి అని నందతండా పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మాలోత్ బలరాం అన్నారు. చుంచుపల్లి మండలం గ్రామపంచాయతీలో ఎన్నికలు ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రభుత్వాన్ని నుండి వచ్చేటువంటి బడ్జెట్ల గురించి ప్రజలకు తెలియపరుస్తూ అభివృద్ధి దిశగా నడిపించడానికి నిరంతరం కృషి చేస్తానని చెప్తున్నారు. స్థానిక ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బలరాంకు మద్దతు ప్రకటిస్తున్నారు. నందా తండాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి జిల్లా తో పాటు రాష్ట్రంలోనే నంబర్ వన్ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దడానికి నిరంతరం కష్టపడతానని ప్రజలకు చెప్తున్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం గ్రామ అభివృద్ధి కోసమే మీలో ఒకడిలా మమేకమవుతూ మీ సమస్యలు తీర్చడానికి నేనున్నానని బలరాం ప్రజలకు హామీ ఇచ్చారు. కావున ప్రజలందరూ కత్తెర గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు. గ్రామంలోని అన్ని వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేసారు. ఈనెల 14న జరిగే ఎన్నికల్లో తనము మంచి మెజారిటీ ఇవ్వాలని కోరుతున్నారు.








## మండలంలో 2 పంచాయతీలు ఏకగ్రీవం

**ఇల్లందు, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**





మండలంలో జరగనున్న 3వ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం నామినేషన్ల ఉపసంహారణ అనంతరం 2 పంచాయతీ ఏకగ్రీవం అయ్యాయి.ధనియాల పాడు పంచాయతీలో సర్పంచ్ గా కాంగ్రెస్ బలపరిచిన సనప సావిత్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే పంచాయతీలో ఉప సర్పంచ్ గా బిఆర్ఎస్ బలపరిచిన అంగోత్ ఆంజనేయులు ను 8 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండలంలోని సుభాష్ నగర్ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వల్లాల మంగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంచాయతీలో 12 వార్డులకు గాను 11 వార్డులు ఏకగ్రీవం కాగా, 8వ వార్డులో ఇరువురు పోటీలో ఉండడంతో ఎన్నిక అనివార్యమైంది.కాగా 29 పంచాయతీలలో ఇద్దరు సర్పంచ్ లు ఏకగ్రీవం కావడంతో మిగిలిన 27 గ్రామపంచాయతీలలో 91 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అదేవిదంగా 29 పంచాయతీలలో 274 వార్డు సభ్యులలో 557 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## దామరతోగు పంచాయతీ ఏకగ్రీవం

**గుండాల, డిసెంబరు 10 ప్రభాతవార్త :**



మండలంలో ఇప్పటికే మామ కన్ను గ్రామపంచాయతీ ఏకగ్రీవం కాగా మరో పంచాయతీ ఏకగ్రీవం అయింది. మండలం పరిధిలోని దామరతోగు గ్రామపంచాయతీ ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. సర్పంచుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కల్తీ కృష్ణారావు, ఉప సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కల్తీ సత్యవతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, వార్డు మెంబర్లుగా కల్తి రవీందర్, మొక్కటి పాపమ్మ, కుంజ వేణు, కొమరం కృష్ణవేణి, కొమరం మహేందర్, రాజం రాకేష్, కొమరం రమేష్ లు ఎన్నికైనట్టు అధికారులు ప్రకటించారు.

## ఎవ్వరూ ర్యాలీలు నిర్వహించవద్దు

### ఈనెల 17 వరకు ఎంసీసీ కోడ్ ఉంది.

### మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 10: ప్రతి ఒక్కరు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ఎవరు కూడా ర్యాలీలు నిర్వహించవద్దని బాణ సంచా కాల్చవద్దని మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్ అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు ఈనెల 17 వరకు ఎంసీసీ కోడ్ అమలులో ఉంటుందన్నారు. ఈ కోడ్ ఉన్నందున మణుగూరు మండలం పరిధిలో 14 గ్రామపంచాయతీలలో ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులు ర్యాలీలు తీయడం గాని, క్రాకర్స్ కాల్చడం, డీజే సౌండ్స్ పెట్టడం, ఎటువంటి కార్యక్రమాలు చేసిన ఎంసీసీ కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఆయన తెలిపారు.

## గిరిజనులకు రక్షణగా సిపిఎం

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 10 (ప్రభావార్త): ఏజెన్సీలో గిరిజనులకు రక్షణగా వారి హక్కులను కాపాడేది సిపిఎం మాత్రమేనని జిల్లా కమిటి సభ్యులు బి చిరంజీవి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మల్లాయిగూడెం పంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేస్తున్న



మొడియం సీత విజయాన్ని కాంక్షి స్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు పోడు భూములు దక్కే వరకూ అలుపెరుగని ఉద్యమం నిర్వహించి కేసులు సైతం ఎదుర్కొని పేదల పక్షనా నాయకత్వం వహించడంలో సీత ముందు ఉన్నారని అన్నారు. పాలక పార్టీల ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయతీగా పనిచేసే సిపిఎం బలపర్చిన సీత ఎన్నికల గుర్తు కత్తెరపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జున్, సోడెం ప్రసాద్, తిరుపతమ్మ, దుర్గారావు, నాగేశ్వరావు, సూర్యకాంతం పాల్గొన్నారు.

## పేట చీఫ్ మున్సిపల్ ఆఫీసర్‌గా అసిస్టెంట్ కలెక్టర్ సౌరభ్ శర్మ

### మూడు వారాల పాటు విధుల నిర్వహణ

### తొలిరోజు రికార్డులు, పారిశుద్ధ్య పనులు తనిఖీ

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 10 (ప్రభాతవార్త): అశ్వారావుపేట మున్సిపాలిటీకి చీఫ్ మున్సిపల్ ఆఫీసర్‌గా అసిస్టెంట్



కలెక్టర్ సౌరభ్ శర్మ మూడు వారాల పాటు విధులు నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం విధుల్లో చేరిన ఆయన అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. స్థానిక కమీషనర్ నాగరాజును అడిగి వివరాలు తెలుసుకొని పరిపాలనపై క్షుణ్ణంగా ఆరా తీశారు. అనంతరం పట్టణంలోని పలు వార్డులను పర్యటించి శానిటేషన్ పనుల నిర్వహణపై గృహ యజమానులతో మాట్లాడారు. ఇంటి పన్నుల చెల్లింపుల విషయంపై అడిగి తెలుసుకున్నారు. దొంతికుంట చెరువు, మినీ క్రీడా ప్రాంగణం ప్రదేశాలను పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు



## సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 10 (ప్రభావార్త): పంచాయతీ ఎన్నికలలో పోటీచేస్తున్న సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని



నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సయ్యద్ సలీమ్ కోరారు. బుధవారం సిపిఐ అభ్యర్థులు పోటీలో ఉన్న ఆసుపాక, మల్లాయిగూడెం గ్రామాలలో ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలనికోరారు. ఈ ప్రచారంలో గన్నెన రామకృష్ణ, నూకవరపు విజయ్‌కాంత్, సిపిఐ అభ్యర్థులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


## దాసాంజనేయ ఆలయానికి విరాళం

### రూ.10లక్షలు డిపాజిట్ చేసిన భక్తులు

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 10 (ప్రభాతవార్త): భగవంతుని కైంకర్యాలకు ఏమాత్రం లోటు రాకుండా ఉండాలనే



ఉద్దేశ్యంతో పట్టణంలో గల దాసాంజనేయ స్వామి ఆలయానికి భక్తులు విరాళం ఏర్పాటు చేసి డిపాజిట్ చేశారు. దాసాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త శీమకుర్తి రామలింగం కుమార్తె కేతేపల్లి మాణిక్యవాణి ఆమె భర్త కేతేపల్లి రామ్ కుమార్‌లు అమెరికాలో స్థిరపడ్డారు. ఓ కార్యక్రమంలో భాగంగా ఇండియాకు వచ్చిన వారు దాసాంజనేయ స్వామి వారికి రూ.10లక్షల రూపాయలను ఎస్‌బిఐ బ్యాంక్‌లో డిపాజిట్ చేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ డిపాజిట్‌పై వచ్చు వడ్డీని స్వామివారి సేవ, పూజా కార్యక్రమాలకు ఉపయోగించాలని ఆ దంపతులు కోరారు.



भारतीय स्टेट बैंक STATE BANK OF INDIA

ASWARAOPET BRANCH

TERM DEPOSIT ADVICE

Only Computer-generated receipt is valid. Do not accept handwritten receipt

Mr RAMKUMAR KETHEPALLI E OR S MANIKYA V

Dear Sir/Madam,

Mr RAMKUMAR KETHEPALLI E OR S MANIKYA VANI K

44727339428

10,00,000.00

10.12.2025

## ఎలక్షన్ డ్యూటీ ఉద్యోగులకు ప్రత్యేక ఓడి...

కొత్తగూడెం, డిసెంబర్ 10 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంలో మూడు విడతల్లో సర్పంచ్ ఎలక్షన్ డ్యూటీ పడ్డ ఉద్యోగ ఉపాధ్యాయుల అనేక ఇబ్బందులు పడడం ఖాయమని తెలుసుకొని రెండు రోజులకు 12,15 ,18తారీకులలో ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని టీజీటీటీఎఫ్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం అందరికీ తెలిసిందే. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,తో పాటు ఖమ్మం జిల్లా కలెక్టర్, ఇతర జిల్లాల కలెక్టర్లు ఈ ప్రత్యేక ఓడి ని కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసారని టీజీటీటీఎఫ్ నేత లక్ష్మణ్ నాయక్ చెప్పారు. మూడు రోజుల ఓడి సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంతో ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. .




## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

దుమ్ముగూడెం .(ప్రభాతవార్త) దుమ్ముగూడెం మండలంలో గురువారం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం పరిశీలించారు మండల పరిషత్ కార్యాలయ



ఆవరణలో ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు మండలంలో ఎన్నికల కోసం చేసిన ఏర్పాట్లను ఎన్నికల్లో పాల్గొని సిబ్బంది వివరాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలని ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి తగు సూచనలను సలహాలను ఆయన అందించారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ సిఐ వెంకటప్పయ్య ఎంఈఓ సున్నం సమ్మయ్య ఏవో నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారుఎన్నికల సిబ్బంది నిరసన. గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనడానికి దుమ్ముగూడెం మండలానికి వచ్చిన సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు మండల పరిషత్ కార్యాల ఆవరణలో అధికారులు ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద ఎన్నికల మెటీరియల్ ను తీసుకు వెళ్లడానికి వచ్చిన సిబ్బందికి మధ్యాహ్న భోజనం సరిగా అందించలేదని నిరసన వ్యక్తం చేశారు

## నవ మహిళా సాధికార కేంద్రంలో యోగ్యత పత్రాల ప్రధానం...

పాల్వంచ టౌన్, డిసెంబర్ 10 (ప్రభాతవార్త): నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రంలో టాలీ అండ్ డీటీపీ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు యోగ్యత పత్రాల ప్రధాన బహుకరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రీజినల్ మేనేజర్, టాలీ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ టి. మల్లేశ్వర గుప్తా హాజరయ్యారు. అనంతరం అతిధులు రీజినల్ మేనేజర్, టాలీ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్, టి మల్లేశ్వర గుప్తా చేతుల మీదుగా డీటీపీ, టాలీ లో శిక్షణ తీసుకున్న విద్యార్థినిలకు యోగ్యత పత్రాలని అందచేశారు. అతిధిగా విచ్చేసిన రిజనల్ మేనేజర్, టాలీఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్, టి మల్లేశ్వర గుప్తా మాట్లాడుతూ టాలీ ప్రాముఖ్యత మరియు ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు.అలాగే నవ లిమిటెడ్ చేపట్టిన సి ఎస్ ఆర్ కార్యమాలను అభినధించారు. అనంతరం నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సి. ఎస్ ఆర్, ఎం. జి. ఎం ప్రసాద్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు నవ లిమిటెడ్ చేపట్టిన కార్యక్రమాల గురించి వివర్నిచారు.మహిళా సాధికార కేంద్రం శిక్షణ ఇవ్వడమే కాకుండా, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశలను కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.జిమ్. కమర్షియల్ ఎన్ ప్రసాద్. టి.అరుణ,దివ్య,శిరీష, రాజేశ్వరావు, వెంకట్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు



# ఓటర్లకు చేరువయ్యేందుకు అభ్యర్థుల ప్రయత్నాలు

## సోషల్ మీడియా వేదికగా జోరుగా ప్రచారం.

ఏన్కూరు, డిసెంబర్10, ప్రభాతవార్త

:పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్..వార్డు సభ్యుల అభ్యర్థులు ఓటర్లకు చేరు వయ్యేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అ భ్యర్థులు అన్ని అస్త్రాలు సంధిస్తున్నారు.వార్డులన్నీ జల్లెడ పడుతున్నారు. కనిపించిన వారినల్ల ఆత్మీయంగా పలకరిస్తున్నారు.ఏకంగా వరుసలు కలిపే స్తూ ఓట్ల గాలం వేస్తున్నారు.కచ్చితంగా తమకు పడే ఓట్లు ఎన్ని..మిగతా వా రు ఎవరు చెబితే వింటారు అన్నదానపై వాకబు చేస్తున్నారు.ఏఒక్క ఓటును వదల కూడదని..ఓటర్ల జాబితా ముందేసుకుని మరి ఎక్కడ ఉన్నారో వెతికే స్తున్నారు.చిరునామా..ఫోన్ నెంబర్ తెలుసుకునే పనిలో పడ్డారు.బరిలో నిలి చిన అభ్యర్థులు ఓటర్ లిస్ట్ దగ్గర పెట్టుకుని ఎవరెవరు వలస వెళ్లారు..ఎక్క డెక్కడ ఉంటున్నారు.వారి ఫోన్ నెంబర్లు తెలుసుకొని వారిని కలిసే అందుకు వెళ్లుతున్నారు.మూడోవ విడత నామినేషన్ ప్రక్రియ ముగిసింది.నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడం..పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించ డం..గుర్తులు కూడా అధికారులు ప్రకటించడంతో గ్రామాలలో పంచాయతీ ఎ న్నికల సందడి మరింత వేడెక్కింది..అభ్యర్థి ఇళ్లల్లో పండుగ వాతావరణ కని పి స్తుంది.తన అనుచరులతో..కుటుంబ సభ్యులతో కలిసి ఇంటింటా ప్రచారా నికి శ్రీకారం చుట్టారు.వాట్సప్ గ్రూపులు ఏర్పాటు




చేసుకొని..సోషల్ మీడియా వేదికగా ప్రచారం జోరు పెంచారు. గ్రామాలలో నలుగురిని ప్రభావితం చేసే కా ర్యకర్తలను మద్యంతో దావత్ షురూ చేశారు.తన గెలుపు కోసం ఏ చిన్న అ వకాశాన్ని వదులుకోవడం లేదు. పోటీకి సిద్ధమైన అభ్యర్థులు కుల సంఘాల ఆధారంగా..మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు.ఒకరిని చూసి ఒకరు అభ్యర్థులు ఖర్చు కు భయపడకుండా వర్గాల వారీగా ఓట్లను ఆకట్టుకునేందుకు వెనుకాడడం లేదు. వలస ఓటర్లకు గాలం..పోటీలో ఉన్న అభ్యర్థులు ఇప్పుడే వలస ఓటర్లను రప్పించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.అభ్యర్థులు వలస ఓటర్లకు గాలం వేస్తున్నారు.గ్రామీణ ప్రాంతాలను వదిలి ఉద్యోగాలు..ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలలో ఉంటు న్న వారికి ఫోన్ చేసి వరుసలు కలిపేసి మాటలతో మస్కా కొడుతున్నారు.ఇ తర ప్రాంతాలలో ఉన్న ఓటర్లకు వరుస బెట్టి ఫోన్లు కొడుతున్నారు.ఓటర్లు ఎ క్కడెక్కడ ఉన్నారనే సమాచార జాబితాను తయారుచేసి..తమ వైపునకు తి ప్పుకునేందుకు రూట్లు వారీగా ఒక్కో నాయకుడికి బాధ్యతలు అప్పగిస్తున్నా రు.ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.నిత్యం ఇదో పనిగా పెట్టుకున్నారు. ఓటింగ్ రోజు తప్పకుండా గ్రామానికి వచ్చి తమకు ఓటు వే యాలని ఫోన్లకు మెసేజ్ లు పంపించి వేడుకుంటున్నారు.పలు గ్రామాలు చెం దిన నాయకులు ఇప్పటికే బయట ప్రాంతంలో ఉన్న వారి దగ్గరకు బయలు దేరి వెళ్లి సమావేశాలు ఏర్పాటు చేసి వారి మనస్సు గెలుచుకునేందుకు ప్రయ త్నం చేస్తున్నారు.కొందరైతే మరో అడుగు ముందుకేసి నేరుగా వాళ్లు ఉన్న చో టికి వెళ్లి కలిసి కచ్చితంగా గ్రామానికి వచ్చి ఓటు వేయాలని కోరుతూ..రవాణ ఖర్చులకోసం అంటూ చేతిలో ఎంతో కొంత పెట్టి వస్తున్నారు.కొంతమంది అ యితే మీరు వస్తారా? లేదా డబ్బులు పంపమంటారా అనే విషయాలు అడిగి తెలుసుకుంటున్నారు.ఫోన్ పే ద్వారా రాకపోకలకు చార్జీలు ఓటర్లను ప్రసన్న చేసుకుంటున్నా పార్టీలు అన్నా బాగున్నారా..ఈనెల 17వ తేదీన సర్పంచ్.. వార్డు సభ్యులకు ఎలక్షన్ జరుగుతాయి.గుర్తుంది కదా? తప్పకుండా అంద రూ రావాలి అంటూ వేడుకుంటున్నారు.వాహనాలు ఏర్పాటు చేసుకొని వ చ్చి ఓటు వేసి వెళ్లిపోతామని అందుకు అయ్యే ఖర్చులు భరించాలని కొంద రు ఓటర్లు చెపుతున్నట్లు సమాచారం.రాష్ట్రాన్ని దాటి వెళ్లిన వారికి ఆన్ లైన్ చెల్లిం పులు సైతం చేస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి..ఇంత కా లం తాము ఎక్కడ ఉన్నామో..ఏమైపోయామో కూడా పట్టించుకోని వారు ఒ క్క సారిగా ఫోన్ చేసి ఆప్యాయంగా పలకరిస్తుండడంతో ఆశ్చర్య పోవడం ఓ టర్ల వంతు అవుతుంది.మరి కొంతమంది అభ్యర్థులు..ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి మద్దతు కోరుతున్నారు.

# ఓటర్లకు గుర్తుంటేనే..గెలుపు.బ్యాలెట్ పై కనిపించని అభ్యర్థుల పేర్లు..

## ఫోటోలు.అభ్యర్థులకు తప్పని గుర్తుల గుబులు.సర్పంచ్..వార్డు సభ్యుల బ్యాలెట్ పై నోటా..నమూనా బ్యాలెట్ పత్రాలతో ప్రచార జోరు.

ఏన్కూరు,డిసెంబర్10, ప్రభాత వార్త

:అసెంబ్లీ..పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల పేరు ఫోటోలు..ఉంటాయి.కానీ గ్రామపంచాయతీ ఎన్నికలలో మాత్రం అభ్యర్థుల పేర్లు..ఫోటోలు..బ్యాలెట్ పత్రాలపై ఎక్కడ కనిపించవు.కేవలం గుర్తులు మా త్రమే ఉంటాయి.ఓటు వేయాలనుకున్న అభ్యర్థి గుర్తు ఏది అనేది ఓటర్లు మ ర్చిపోతే అంతే సంగతి.ఒకరికి వేయాల్సిన ఓటు..మరొకరికి పడుతుంది.దా ని ఫలితంగా అభ్యర్థుల జాతకాలు తలకిందులయ్యే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో అభ్యర్థులు తమకు కేటాయించిన గుర్తు..ఓటర్లకు గుర్తుండే లా ప్రచారం సాగిస్తున్నారు.పల్లెల్లో ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది.ఇప్ప టికే మూడవ విడత బరిలో నిలిచిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు కే టాయించిన..గుర్తులతో ప్రచారం హోరెత్తిస్తున్నారు.గ్రామపంచాయతీ ఎన్నిక లలో పోటీ చేస్తున్న అభ్యర్థుల భవితవ్యం వారికి కేటాయించిన గుర్తులు పైనే ఆధారపడి ఉంది.తమకు కేటాయించిన గుర్తులను ప్రజల మనస్సులలో ము ద్రపడేలా ఎవరు ప్రచారం చేస్తారో వారికే విజయ అవకాశాలు అధికంగా ఉం



టాయి.నంలభంగా గుర్తుంచుకునే గుర్తులు వచ్చిన అభ్యర్థులకు..ఇతర అభ్య ర్థుల కంటే విజయ అవకాశాలు ఎక్కువే.గ్రామపం చాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు..ఫోటోలు..ఏవి బ్యాలెట్ పత్రాలపై ఉండవు.ఒక్క గుర్తు లు మాత్రమే ఉంటాయి.పార్టీలకు సంబంధం లేని స్వతంత్ర గుర్తులు మాత్ర మే అభ్యర్థులకు కేటాయించారు.ఆయా పార్టీల మద్దతుతో ఈఎన్నికలు జరు గుతున్నా..బరిలో ఉన్న అభ్యర్థులు మాత్రం పార్టీలకు సంబంధం లేని గుర్తుల తోనే ఓటర్ల వద్దకు వెళ్లాల్సిందే.రాష్ట్ర ఎన్నికల సంఘం..గ్రామపంచాయతీ పో టీలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థులకు 30 గుర్తులు..ఉంగరం..కత్తెర..బ్యాట్.. ఫుట్బాల్..లేడి పర్సు..టీవీ రిమోట్..టూత్ పేస్ట్..స్పానర్.. చెత్త డబ్బా..నల్ల బోర్డు..బెండకాయ..కొబ్బరి తోట..వజ్రం..బకెట్..డోర్ హ్యాండిల్..టీ జల్లెడ.. చేతి కర్ర..మంచం..పలక..టేబుల్..బ్యాటరీ లైటు..బ్రష్..బ్యాట్స్ మాన్..మని షి మరియు తెరచాపతో పడవ..బిస్కెట్..వేణువు..చైన్..చెప్పులు..గాలి బు డగ..స్టంప్స్..కేటాయించింది.అదే విధంగా వార్డు సభ్యులకు 20 గుర్తులు..గౌ ను..గ్యాస్ పొంయ్య..స్వాల్..గ్యాస్ సిలిండర్..బీరువా..ఈల..కుండ..డిష్ అం టీనా..గరాట..మూకుడు..ఐస్ క్రీమ్..గాజు గ్లాసు..పోస్ట్ డబ్బా..కవర్..హాకీ క ర్ర బంతి..నెక్ టై..కటింగ్ ప్లేయర్..పెట్టే..విద్యుత్ స్తంభం..కెటిల్.. చొప్పున కే టాయించింది.ఒకటి నోటాతో కలిపి ఒకటి మొత్తం 21 గుర్తులు ఉంటాయి.ఎ న్నికల సంఘం కేటాయించిన గుర్తులనే రిటర్నింగ్ అధికారులు అభ్యర్థులకు కేటాయించారు.అభ్యర్థులకు పేరులోని మొదటి తెలుగు అక్షరాల మాల క్ర మం ఆధారంగా గుర్తులను కేటాయించారు.అభ్యర్థులు నామినేషన్ వేసిన డాక్యుమెంట్ లో తమ పేరుని ఏవిధంగా పేర్కొంటే..ఆ పేరు లోని మొదటి అ క్షరం..ఆధారంగానే గుర్తులను కేటాయించారు.షెడ్యూల్ విడుదలైన తరువా త వ్యక్తి గతంగా ప్రచారం చేసిన అభ్యర్థులు రిటర్నింగ్ కేటాయించిన గుర్తులు తోనే ప్రచారం చేస్తున్నారు.అభ్యర్థులు తమ గుర్తులను ఓటర్ల మనస్సులో గు ర్తుండి పోయేలా ప్రచారం చేస్తేనే విజయ అవకాశాలు ఉంటాయి.పోలింగ్ కేం ద్రంలోకి వెళ్లిన తరువాత తాము ఓటు చేయాలనుకున్న అభ్యర్థి గుర్తు..గుర్తు కు రాకపోతే ఎవరికో వేయాల్సిన పరిస్థితి ఉత్పన్నమవుతాయి.ఇదిఇలా ఉం టే ఒకే పోలికతో పలుగుర్తులు ఓటర్లను తికమక చేసే అవకాశాలు ఉన్నాయి. పలక..నల్లబోర్డు..మంచం..ఒకే లాగా ఉండడంతో ఓటర్లు ఇబ్బంది పడే అవ కాశం ఉంది.

## వెంకట్రామపురం గ్రామసర్పంచ్ రామిరెడ్డి ఏకగ్రీవం

మేళ్ళచెరువు డిసెంబర్10ప్రభాతవార్త:

మండలంలోని వెంకట్రామాపురం గ్రామ సర్పంచ్గా బేతా రామిరెడ్డి, ఉపసర్పంచ్గా షేక్ కరీంసాహేబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వార్డుసభ్యులుగా 1వ వార్డు చిన్నపంగు సురేశ్, 2 చింతకుంట్ల లక్ష్మారెడ్డి, 3 బేతా వెంకటరెడ్డి, 4 షేక్ నాగుల్మీరా, 5 షేక్ జోరోబీ, 6 షేక్ ఖాసింబీ, 7 షేక్ కరీంసాహేబ్, 8 కలసాని కళావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామములో ఐకమత్యముగా సర్పంచ్, ఉపసర్పంచ్, అన్ని వార్డులకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులు హర్షం వ్యక్తంచేసి అభినందించినారు.




## విద్వాన్ స్కూల్లో సెమి క్రిస్టమస్
## ఏసుక్రీస్తు అందరి రక్షకుడు



కారేపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఏసుక్రీస్తు కొందరికే కాదు అందరికీ రక్షకుడని పాస్టర్ రమేష్ బాబు అన్నారు.సింగరేణి మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కారేపల్లి విద్వాన్ హైస్కూల్లో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రెవరెండ్ చంద్రకాంత్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు కొందరికే కాదు అందరికీ రక్షకుడన్నారు. సర్వసృష్టికి సువార్తను అందించడమే మన బాధ్యత అని, ఏసు ప్రేమ స్వరూపి అని మనకోసమేమరణించాడన్నారు. మన కోసం మతాలను సష్టించేందుకు రాలేదన్నారు. ఆయనపైవిశ్వాసం వుంచితే నిత్య జీవం ఇస్తాడని చెప్పారు. సాధారణంగా క్రైస్తవులు భయంతో వుంటారని, ప్రేమతో వుండటం లేదన్నారు. దేవుడు గురించి తెలిసిన వారికి భయం వుండదన్నారు. లోకాన్ని రక్షించడానికే ఏసు ప్రభువు భూమి మీదకు వచ్చారన్నారు ప్రతి ఒక్కరూ ఏసు మార్గంలో నడుచుకోవాలన్నారు. అందరూ ఐకమత్యం కలిగి అనేకులకు మాదిరికారముగా ఉండాలని లేనివారికి సహాయ సహకారాలు చేయాలన్నారు. మనమందరము ప్రేమ చూపించాలని దేశ ప్రజలందరి కొరకు మనము ప్రార్థనలు చేయాలన్నారు. దేశం క్షేమంగా ఉన్నప్పుడే మనము క్షేమంగా ఉంటాం అది మన అందరి హక్కు వచ్చే క్రిస్టమస్ సందర్భంగా పేదలను ఆదరించే రీతిగా మన సేవకులు ఉండాలి సేవా అంటేనే చాలా కష్టమైనది అన్ని తట్టుకొని చేసిన వారే నిజమైన సేవ అన్నారు.ఈ కార్యక్రమంలో అనేకులకి మేలుకరంగా ఈ క్రీస్తు జన్మదినాన్ని మనము జరుపుకోవడానికి దేవుడు ఇచ్చిన భాగ్యము ప్రపంచమంతా కూడా క్రీస్తు జన్మదిన మనము కూడా చేసుకుంటున్నాం అన్నారు. పాస్టర్లు తన్నీరు పురుషోత్తం చౌదరి డేవిడ్ రాజు జేమ్స్ చాకోపు ప్రార్థనలు చేసినారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు టీ. మధు సుధన్ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ కార్యదర్శి విలియం కేరి జేమ్స్ చాకోపాల్ రాజ్ తన్నీరు పురుషోత్తం , జాన్ ప్రకాష్ త్యాగరాజు డేవిడ్ రాజు సుదర్శన్ బాలకృష్ణ లివింగ్టన్ తదితరులు పాల్గొన్నారు..

## కొమ్మినేపల్లి కాంగ్రెస్ అభ్యర్థి అనురాధ ఏకగ్రీవం

కామేపల్లి,డిసెంబర్ 10 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వర్గా ల కతీతంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అందరూ ఏకతాటిపైకి వచ్చి ఏకగ్రీవంగా చేసుకుంటున్నారు.ఈ క్ర మంలో కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని ధరావత్ అనురాధ ను గెలిపిం చడానికి నామినేషన్ల తదనంతరం జరిగి న పరిణామ క్రమంలో రెబల్స్ బానోత్ న రసింహ నాయక్,దారావత్ లాలు,వార్డు మెంబర్లను ను ఏకతాటిపైకి తీసుకువచ్చి పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా ధరా వత్ అనురాధ ను బుధవారం ఏకగ్రీవం చేసుకున్నారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన ము గ్గురు సర్పంచ్ అభ్యర్థులు,48 వార్డు సభ్య లు బరిలో ఉండ టంతో అయోమయం నె లకొన్నది.జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్, షేక్ ఫతే మహమ్మద్, ధనియాకుల హనుమం తరావు,మద్దినేని రమేష్ బాబు తదితరు లు కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి రెబల్ గా నామినేష న్ వేసిన నరసింహా నాయక్ ను ఒప్పించ డం జరిగిందని.12 వార్డులలో కూడా ఒక అభ్యర్థి మాత్రమే ఉండేటట్లుగా చేయ డం జరిగిందని, ఒక జాతీ య పార్టీలో గ్రామస్థాయిలో పరిష్కరించు కోవడం చాలా ఆనందంగా ఉందని ప్రకటించారు ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహా నాయక్,ధనియాకుల మాధవ రావు,జక్కంపూడి వెంకటేశ్వర్లు, తోటకూరి భద్రయ్య,ధరావత్ లాలు,దొడ్డ పరమేష్, చల్ల స్వాతి,మేకల మల్లికార్జునరావు,బోడ శ్రీను,గుగులోత్ బావ్ సింగ్,బానోత్ స్వర్ణ కుమారి, కొమ్మినేని శ్రీనివాసరావు,షేక్ రబ్బానీ పాషా,మొగిలి శ్రీను,మేకల లక్ష్మీ నారాయణ, షేక్ మీరంబి,బాదావత్ రాజి, భూక్యా అరుణ, బానోత్ రామచంద్రు, దొడ్ల వేణు, శబరినాథ్ పాల్గొన్నారు.

# మండలంలో పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు వీరే

### అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన అధికారులు....

*సత్తుపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త*

సత్తుపల్లి మండలంలో మూడో దశలో ఈనెల 17వ తేదీన జరగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల, ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మంగళవారం రంగంలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులకు అధికారులు గుర్తులు కేటాయించారు. మండలంలో 21 గ్రామపంచాయతీలు గాను మూడు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా, 18 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్న ఈ దిగువ తెలిపిన వారికి ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఎంపీఓ జోష్నాదేవి గుర్తులు కేటాయించినట్లు మంగళవారం తెలిపారు. బుగ్గపాడు పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులైన బొడ్డు రోజా లక్ష్మి ్మ (ఉంగరంగుర్తు )మోదుగమూడి తులసీదేవి (కత్తెర గుర్తు) బేతుపల్లి లో కొప్పుల శ్రీనివాసరావు కి ఉంగరం గుర్తు, దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) కి కత్తిర గుర్తు చెరుకుపల్లిలో పొట్ట బాబురావుకి ఉంగరం, బొమ్మ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డికి, కత్తెర గుర్తు, గంగారం కనసాని కమలకు ఉంగరం గుర్తు, కాకర్ల రేవతికి కత్తెర గుర్తు, గౌరు గూడెం తోటకూర అనూష కి ఉంగరం గుర్తు, తోటకూర పూజిత కి కత్తెర గుర్తు, లక్షీ ్మ పట్టే కు బ్యాట్ గుర్తు, కాకర్లపల్లి చల్లారి వెంకటేశ్వరరావుకు ఉంగరం గుర్తు, పబ్బు అప్పారావు, కత్తెర గుర్తు, మారేశ్వర్ రావు పొదిలి, బ్యాటు గుర్తు, కిష్టాపురం అజ్మీరా ప్రసాద్కు ఉంగరం గుర్తు, ధారావత్ సామేలుకు కత్తెర, పొన్నగంటి జోగారావు కు బ్యాటు గుర్తు, తోటచర్ల భాను ప్రకాష్ కు ఫుట్బాల్ గుర్తు, మూతిని భద్రాచలం కు లేడి పర్స్ గుర్తు, కిష్టారం చల్లగుండ్ల అప్పారావుకు ఉంగరం, నరుకుల్ల రాజేశ్వరి కి కత్తెర గుర్తు, పత్తిపాటి మధుకి బ్యాట్ గుర్తు, మోరంపూడి కృష్ణయ్యకు ఫుట్బాల్ గుర్తు, కొత్తూరు లో అయినంపూడి శ్రీనివాసరావు కి ఉంగరం గుర్తు, అయినంపూడి సత్యనారాయణ కత్తెర గుర్తు, పాకల గూడెం లో ధారావత్ మంగయ్యకు ఉంగరం గుర్తు, ధారావత్ సునీతకు కత్తెర గుర్తు, రేగళ్లపాడు మెచ్చు దేవరాజుకు ఉంగరం గుర్తు, వడ్డంగి రవీంద్ర కు కత్తెర గుర్తు, రేజర్ల లోభీమిరెడ్డి అరుణకు ఉంగరం గుర్తు, ఏసంపల్లి శ్రీదేవికి కత్తెర గుర్తు, దేశి రెడ్డి సత్యవతికి బ్యాట్ గుర్తు, సింగపోగు అనూషకు ఫుట్బాల్ గుర్తు, రుద్రాక్షపల్లిలో కుంట వెంకటేశ్వరావుకు ఉంగరం గుర్తు, గంటా శ్రీనివాసరావుకు కత్తెర గుర్తు, పాయం నాగేంద్రబాబుకు బ్యాట్ గుర్తు, సారా రాజ్ కుమార్ కు ఫుట్బాల్ గుర్తు, సదాశివునీపాలెం లో చాట్ల దుర్గకు ఉంగరం గుర్తు, దుబ్బాక యశోదకు కత్తెర గుర్తు, బంక సునీతకు బ్యాట్ గుర్తు, సిద్ధారం తోటకూర మధుకు ఉంగరం గుర్తు, తోటకూర లక్ష ్మణరావుకు కత్తెర గుర్తు, బొడ్డు నాగరాజుకు బ్యాట్ గుర్తు, తాళ్లమడ లో కోట కృష్ణయ్యకు ఉంగరం గుర్తు, సిరికొండ వంశీకు కత్తెర గుర్తు, తుంబూరు లో చీకటి చిట్టి రావుకు ఉంగరం గుర్తు, కుసంపూడి వీరబాబుకు కత్తెర గుర్తు, యాతాల కుంట లో తాటి ఈశ్వరకి ఉంగరం గుర్తు, మెచ్చు శ్రీలక్షి ్మకి కత్తెర గుర్తులు లను కేటాయించినట్లు అధికారులు తెలిపారు.







## కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లోకి 20 కుటుంబాలు చేరిక

### బీఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణ్ రావు

*పెనుబల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలం వీఎం బంజార్ పంచాయితీ లో బుధవారం 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా వీరికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంసి చైర్మన్ లక్ష ్మ ణ్ రావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాలు మేరకు పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. వీఎం బంజార్ కి చెందిన భుక్యా రాజబాబు కి కండువా కప్పి స్వాగతం పలికారు. ఆయనతో పాటు తేజవత్ భద్రు, భానోత్ భద్రు, ఇస్లావత్ హరి, శంకర్, తేజవత్ నాగేశ్వరావు, భుక్యా రాణి, ఇస్లావత్ సునీత, మేకతోట్టి కృష్ణవేణి,



తేజవత్ సోని, సక్రి, భద్రమ్మ, పద్మ, భూలి, చంద్రమ్మతో పాటు మరి కొందరు తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చెక్కిలాల మాట్లాడుతూ కెసిఆర్ చేసిన అభివృద్ధిని సండ్ర చేసిన పనులను చూసి రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది ఎన్నో పార్టీ ల నుండి తెరాస లోకి చేరుతున్నారని అన్నారు. అదేవిధంగా ఇక్కడ కూడా రాజబాబు తో పాటు పలు కుటుంబాలు పార్టీ లోకి చేరటం చాలా సంతోషం అన్నారు. రాబోయే కాలం అంత మనదే అని ఎవ్వరు కూడా అధైర్య పడాల్సినంత అవసరం ఎవ్వరికి లేదని అభయం ఇచ్చారు. ఈ ప్రాంత ప్రజలకు 108 వాహనం కంటే ముందు వచ్చే సమర్ధవంతమైన నాయకుడు మన సండ్ర ఉన్నారని ఆయనతో పాటు మండల తెరాస పార్టీ ఉందని అన్నారు. ధైర్యంగా ముందుకు సాగి తెరాస పార్టీ బలపర్చిన అభ్యర్థి టీడీపీ, బీజేపీ నాయకుల సహకారం తో ముందుకు సాగటం జరుగుతుందని రాజబాబు ను అఖండ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. ఏఏ పార్టీ నుండి గెలిచినా కూడా గ్రామానికి సర్పంచ్ ప్రధమ పౌరుడు అని అది రాజ్యాంగం ఇచ్చిన హాక్కు అని ఎవ్వరి బెదిరింపులకు భయపడొద్దని అన్నారు. ఈ కార్యక్రమం లో చెక్కిలాల లక్ష ్మ ణ్ రావు తో పాటు మాజీ సర్పంచ్ తేజవత్ తావునాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ గౌస్, మండల ఎస్సి సెల్ నాయకులు కోట ప్రభాకర్, సినియర్ నాయకులు వేముల సురేష్ గౌడ్, మరకాల చంటి, మరకాల వెంకీ, బజ్జురి వంశీ, తదితరులు పాల్గోన్నారు.



## కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులకు క్రమశిక్షణ చర్యలకు సిపార్స్....

### ప్రచారంలో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే, ఫోటోలు వాడరాదు..

*సత్తుపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త*

స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలకు ఈనెల 17వ తారీఖున సత్తుపల్లి నియోజకవర్గంలో జరుగుతుండటంతో గ్రామపంచాయతీలలో సర్పంచి అభ్యర్థుల పదవులకు కాంగ్రెస్ పార్టీ నుండి రెబల్స్ గా నామినేషన్లు వేసిన అభ్యర్థులు ఉపసంహరణ నాటికి రంగం నుంచి తప్పుకోకపోవడంతో కాంగ్రెస్అధిష్టాన వర్గం రెబల్స్ తీరుపై సీరియస్ గా ఉంది. ఈ మేరకు సత్తుపల్లి మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు మొదటి నుంచి రెబల్స్ అభ్యర్థులను సముదాయించి , భూజ్జగింపు లతో వస్తున్నప్పటికీ రెబల్స్ ఖా తర్ చేయకపోవడం తో చివరకి మండల కాంగ్రెస్ పార్టీ అట్టివారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు బుధవారం పత్రికలకు విడుదల చేశారు. ఈ దిగువతెలిపిన గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేస్తున్న రెబల్స్ అభ్యర్థుల పై క్రమశిక్షణ చర్యలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి సిఫార్స్ చేసినట్లు శివ వేణు తెలిపారు.



కాంగ్రెస్ పార్టీకి రెబల్సుగా పోటీలో ఉన్న అభ్యర్థులైన కాకర్లపల్లి గ్రామపంచాయతీ నుండి పొదిలి మారేశ్వర రావు, బెతుపల్లి నుండి దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) తుంబూరు నుండి కుసం పూడి వీరబాబు, సదాశివుని పేట నుండి కాల్నేని రాజేష్, చెరుకుపల్లి నుండి మెచ్చు రామకృష్ణ, పొట్ట బాబురావు, సిద్ధారం పంచాయితీ నుండి ఏంపాటీ సతీష్ లా పై క్రమశిక్షణ చర్య లు తీసుకోవటానికి మండల కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. పై గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ అభ్యర్థులుగా రంగంలో ఉన్న వీరు ఆయా గ్రామాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులైన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్ల తో ఫోటోలుడోర్ పోస్టర్లు గాని, ఫ్లెక్సీలు పై పెట్టి ప్రచారం చేయటం గాని, మెడలో మూడు రంగుల కండువా కప్పుకొని ప్రచారంలో పాల్గొనడం గాని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులమని చెప్పుకొని ప్రచారం చేయటం గాని ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో అట్టి వారిపై చర్యలు తీసుకోవటానికి సిద్ధంగా ఉందని పార్టీ అధ్యక్షుడు శివ వేణు హెచ్చరించారు.

## వేంసూర్ లో మూడు పంచాయతీలు ఏకగ్రీవం.

*వేంసూర్,డిసెంబర్ 10,ప్రభాతవార్త.*







వేంసూరు మండలంలోని 26 గ్రామపంచాయతీలో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి.పల్లెవాడ గ్రామపంచాయతీలో పొట్లపల్లి శ్రీదేవి,వైయస్ బంజర్ లో కనుమత రెడ్డి రంగారెడ్డి, ఎర్రగుంటపాడు లో చిలక వసంతం.ఆ మూడు గ్రామపంచాయతీలో ఉత్కంఠ భరితంగా అభ్యర్థులు మంతనాలు నడిపిన అనంతరం ఏకగ్రీవాలకు పూనుకోగా ఈ మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి.నామినేషన్ల ఉపసంహరణ తర్వాత మండలంలో మొత్తం 214 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి,ఇందులో 436 మంది వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్నా రు,30 వార్డులు ఏకగ్రీవమయ్యాయి.23 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 55 మంది బరిలో నిలిచారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించండి

### ఎన్నికల ప్రచారంలో ఎంపీ రామ సహాయం

### ఇంటింటి ప్రచారంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు

*రుద్రంపూర్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:*

పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ తరఫున బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రుద్రపూర్ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి భాను కేస్లీ గౌతమ్ పూర్ సర్పంచ్ అభ్యర్థి అనూష లకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని ఎంపీ మాట్లాడుతూ... టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఆ లోటును పూడుస్తూ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించడంలో సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నామని చెబుతూ అప్పుల ఊబిలో నిలబెట్టిన గులాబీ పార్టీకి గత ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, ఈసారి పంచాయతీ ఎన్నికల్లో కూడా ఓట్ల ద్వారా టిఆర్ఎస్ కు గట్టి సమాధానం ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోండి... పంచాయతీలను సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించుకోండి... అని అన్నారు. హస్తం పార్టీ మద్దతుతో బరిలో ఉన్న అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీలోని నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక బడ్జెట్ను కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోనేరు సత్యనారాయణ చిన్ని తూము చౌదరి, వీరబాబు మీ రెడ్డి జనార్దన్ రెడ్డి, ఆకునూరి కనకరాజు ఇతర నాయకులు పంచాయతీలు తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు మద్యం సిండికేట్ వ్యాపారులకు లక్కు... కొత్త కిక్కు

**మద్యం వ్యాపారుల సిండికేట్ మాయాజాలం**

**మండల కేంద్రం లోనే ఐదు మద్యం దుకాణాలు**

**జనావాసాల మధ్యనే మద్యం దుకాణాలు**

**రిటైల్ మద్యం దుకాణాలు మూడు హోల్ సేల్ దుకాణాలు**

**రెండుకలిసివచ్చిన పంచాయతీ ఎన్నికలు**

**ప్రారంభంలోనే లక్షల్లో ఆదాయ మార్గం**

**ఆనందోత్సాహాలతో మద్యం సిండికేట్ వ్యాపారులు**

*నేలకొండపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఏశుభ సమయాన కొత్త మద్యం దుకాణాలకు అనుమతులు మంజూరు చేసిందో కానీ ప్రస్తుతం వ్యాపారుల పంట పండింది. కొత్త మద్యం పాలసీ ప్రారంభమయ్యే సమయానికే సర్పంచ్ ఎన్నికలు ఉండడంతో అమ్మకాలు జోరుగా సాగుతోన్నాయి. ఎన్నికల సమయంలో పారే మద్యం బహిరంగ రహస్యమే. 202527 సంవత్స రానికి కేటాయించిన నూతన మద్యం దుకాణాలు డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే లోపు మద్యం దుకాణాలకు కిక్కేకిక్కు. రెండేళ్ల కాలపరిమితికి ఎక్సైజ్ శాఖ ఇటీవల మద్యం దుకాణాల కోసం టెండర్ లు పిలిచి డ్రా పద్ధతిన మద్యం దుకాణాలు కేటాయించిన విషయం తెలిసిందే. పాత మద్యం దుకాణాలకు నవంబర్ 30తో గడువు ముగిసింది. కొత్తగా టెండర్ లు దక్కించుకున్న వ్యాపారులు ఎక్సైజ్ అధికారు లకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు సమర్పించి షాప్ ల నిర్వహణకు లైసెన్స్ లు పొందారు. నేలకొండపల్లి మండలం నందు గతంలో 5 మద్యం దుకాణాలు ఉండేవి. అందులో నేలకొండపల్లి మండలం కేంద్రం నందు మూడు, రాజేశ్వరపురం గ్రామంలో ఒకటి, చెరువు మాదారం గ్రామంలో ఒకటి ఉండేవి. ఎక్సైజ్ శాఖ సడలింపు నిబంధనలతో ప్రస్తుతం మండల కేంద్రమైన నేలకొండపల్లి గ్రామం నందు ఐదు మద్యం దుకాణాలను వ్యాపారులు ఏర్పాటు చేసుకున్నారు. మద్యం టెండర్ లలో దుకాణాలను దక్కించుకున్న వారి నుంచి కొత్తగా కొందరు ఆయా దుకాణాలను ఖిగుడ్ విల్ఖి పేరుతో ఎక్కువ మొత్తం చెల్లించి కొనుగోలు చేసినట్లు సమాచారం. ఈ దుకాణాల కొనుగోలు చేసిన వ్యాపారులు సిండికేట్ గా మారారు. దీంతో మండల కేంద్రంలో మూడు మద్యం రిటైల్ దుకాణాలు, మరో రెండు దుకాణాలు పక్కపక్కనే ఏర్పాటు చేసుకుని మద్యం హోల్ సేల్ వ్యాపారం ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలతో పల్లెల్లోని బెల్ట్ షాపులకు జోరుగా విక్రయాలు సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు కేవలం ప్రేక్షకపాత్ర వహిస్తుండం గమనార్హం. రెండవ విడత ఎన్నికలలో భాగంగా డిసెంబర్ 14వ తేదీన నేలకొండపల్లి మండలం నందు గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతుండడంతో మద్యం భారీగా అమ్ముడయ్యే అవకాశం ఉంది. కొత్త సంవత్సరం నేపథ్యంలో డిసెంబర్ 31న కూడా విక్రయాలు ఎక్కువగా ఉంటాయి. జనవరిలో సంక్రాంతి పండుగ సైతం కలిసిరానుంది. పంచాయతీ ఎన్నికల తర్వాత ఎంపీటీసీ, జెడ్పీ టీసీ, కో ఆపరేటివ్ ఇలా వరుసగా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. దీంతో ఈసారి భారీగా అమ్మకాలు జరిగి రెట్టింపు ఆదాయం వచ్చే అవకాశం ఉందని వ్యాపారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు భావిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ మద్యం సరఫరా ఏర్పాట్లను వేగవంతం చేసింది. నామినేషన్ ల ఘట్టం నుంచే పల్లెల్లో మద్యం తో కూడిన విందులు ప్రారంభమయ్యాయి. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఖర్చుకువెనకాడటం లేదు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ఓటర్ లను ప్రసన్నం చేసుకునేందుకు తమ వెంట వచ్చే అనుచరగణానికి నిత్యం విందులు ఏర్పాటు చేస్తున్నారు. ఇక పోలింగ్ ముందు రోజు మద్యం, డబ్బుల పంపకాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సి న పని లేదు. పంచాయతీ ఎన్నికలు కొత్త మద్యం వ్యాపారులలో హుషార్ నింపుతోంది. వ్యాపారం ప్రారంభం లోనే మద్యం సిండికేట్ వ్యాపారులకు లక్షల్లో ఆదాయం సమకూరనుంది.ఎన్నికల ప్రచారానికి అతి తక్కువ సమయం ఉండటం, ఇప్పటి నుంచే రాజకీయ పార్టీల అభ్యర్థులు ఓటర్ ల మద్దతు కూడగట్టుకొని ఓట్లు పొందేందుకు మద్యాన్ని ఎరగా వేస్తున్నారు. ఎన్నికల్లో మద్యం, డబ్బును అరికడతామని ఒక వైపు అధికారులు చెబుతున్నా మరోవైపు పల్లెల్లో ఇప్పటికే బెల్టు షాప్ లు ఏర్పాటు చేసుకున్న వారు జోరుగా మద్యం విక్రయిస్తున్నారు. మద్యం సరఫరాను నివారించేందుకు ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి.




## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడి**

*నేలకొండపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:*

ఈ నెల 14 వ తేదీన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు జరుగునున్న 36వ నెల నెలా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవనం నందు స్థానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిభిరంలో బీపీ, షుగర్, మూర్ఛ (ఫిట్స్), తలనొప్పి, మూత్రపిండాల వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిభిరంలో డాక్టర్ రావెళ్ల రంజిత్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ గుడిపూడి రాజేష్ ఎంబిబిఎస్, డిఎన్బి (ఇఎన్టి) చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు, డాక్టర్ కొంగర రాకేష్ ఎంబిబిఎస్, ఎండి, ఆర్థో, (కీళ్లు, ఎముకల ప్రత్యేక వైద్య నిపుణులు), డాక్టర్ హస్నద్ బాబా ఎంబిబిఎస్, డాక్టర్ అడపా జయశ్రీ ఎంబిబిఎస్, ఎంఎస్, ఆప్తాలజీ (నేత్ర వైద్య నిపుణులు రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ, షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ జయశ్రీ కంటి హాస్పిటల్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే వైద్య శిభిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని ఆయన చెప్పారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. మరింత సమాచారం కొరకు సెల్ నెంబర్ 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కె.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## అతిథి అధ్యాపక పోస్టుకు ధరఖాస్తులు ఆహ్వానం

*నేలకొండపల్లి, డిసెంబరు 10 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. రసాయన శాస్త్రంలో ఒక్క పోస్టు ఖాళీగా ఉందన్నారు. సంబంధిత విభాగంలో పీజీలో 55 శాతం కనీస మార్కులు, నెట్, సెట్, స్లెట్, పీహెచ్.డి అర్హత కలిగి బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యమిస్తామన్నారు. ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 3గంటల లోపు కళాశాల కార్యాలయంలో ధరఖాస్తులు అందజేయాలని ఆమె తెలిపారు.




## ఈవీయం ద్వారా ఓటింగ్ విధానాన్ని రద్దు చేయాలి

**టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు డిమాండ్**

*నేలకొండపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:*

ఈవీఎం ద్వారా ఓటింగ్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు డిమాండ్ చేశారు. బుధవారం కొత్తకొత్తూరు నందు స్థానిక విలేకరులతో గోపగాని శంకరరావు



మాట్లాడుతూ ఈ ఎన్నికల విధానం వలన నేరగాళ్లు, సంఘ, విద్రోహకరశక్తులు, చట్టసభలకు ఎన్నికయ్యే విధంగా వాటిని ఉపయోగించుకుంటున్నారని అన్నారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. బీహార్ ,మహారాష్ట్ర ఎన్నికలలో మొత్తం ట్యాంపరింగ్ చేశారని ఆయన ఆరోపించారు. ఎన్నికల సంఘం కేంద్రం పాలకుల చేతిలో కీలుబొమ్మగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. ఈవీఎయం వద్దు, బ్యాలెట్ ముద్దు అనే నినాదంతో క్షేత్ర స్థాయి నుంచి ఆందోళన చేస్తామని ఆయన చెప్పారు. స్వచ్ఛమైన పాలన అందించాలంటే బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఖమ్మం నగరం నందు బ్యాలెట్ పేపర్ తో ఎన్నికలు నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశంను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, గడ్డం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## వైద్య విధాన పరిషత్ ను రద్దు చేయాలి

**వివిపి ఉద్యోగులు డిమాండ్**

*నేలకొండపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:*

వైద్య విధాన పరిషత్ (వివిపి) ని రద్దు చేయాలని నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. బుధవారం వివిధ డిమాండ్ లతో కూడిన వినతి పత్రంను నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ కే.రాజేష్ కు వారు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడారు. వివిపి నుంచి తొలిగించి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఉద్యోగులకు 010 అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సెకండరీ హెల్త్ సర్వీసెస్ బలోపేతానికి అవసరమైన సిబ్బందిని వెంటనే నియమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు వరకుమారి, ఇందిర, మాధవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలింపు





## కలెక్టర్ జితేష్ వి పాటిల్

**బూర్గంపహాడ్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రిని సెక్టార్లవారీగా సంబంధిత పోలింగ్ స్టేషన్లకు భద్రత నడుమ సిబ్బందిని తరలించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సాధారణ గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబర్ల ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ వేరువేరుగా సందర్శించి గ్రామపంచాయతీ ఎన్నికల విధులలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చి వారి వారి పోలింగ్ స్టేషన్ లకు పంపిన అనంతరం ఆయన మాట్లాడుతూ బూర్గంపహాడ్ మండలంలో 18 గ్రామపంచాయతీల సర్పంచుల ఎన్నికలకు గాను ఐదు సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరగగా 13 గ్రామపంచాయతీలకు 48 మంది సర్పంచ్ పదవికి నామినేషన్లు వేసి బరిలో ఉన్నారని, అలాగే 182 వార్డులకు 57 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నుకోగా 125 వార్డులకు 308 మంది వార్డ్ మెంబర్ గా బరిలో నిలుచున్నారని అన్నారు. గురువారం నాడు జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలింగ్ స్టేషనులకు ప్రత్యేక పోలీస్ భద్రత నడుమ పూర్తిస్థాయి సెక్యూరిటీతో ఆయా సెక్టార్లకు పోలింగ్ సామాగ్రి పంపించడం జరిగిందని అన్నారు. ప్రతి సెక్టార్ రూటుల వారీగా పోలింగ్ స్టేషన్లను బట్టి సిబ్బందిని చేరవేయడానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి పదిమంది రూట్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగిందని,165 పోలింగ్ స్టేషన్లకు గాను 04 మంది జోనల్ అధికారులను , 165 పోలింగ్ స్టేషన్లకు 165 పిఓలు,240 ఓపిఓ లు రిజర్వుగా 30 మంది పోలింగ్ సిబ్బందిని కూడా నియమించడం జరిగిందని అన్నారు. ఎన్నికల విధులకు వెళ్లే పోలింగ్ స్టేషన్ల సిబ్బందికి చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, అలాగే పోలింగ్ స్టేషన్లలో కరెంటు, మంచినీటి సౌకర్యం, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ స్టేషన్లలో నియమించబడ్డ సిబ్బందికి ముందుగా పోలింగ్ మెటీరియల్ ఇవ్వడం జరిగిందని, వారు సామాగ్రి సరి చూసుకున్న అనంతరం పంచాయతీ రాజ్ జిల్లా రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, సహాయ ఎన్నికల అధికారి జమలారెడ్డి సమక్షంలో పోలీస్ స్టేషన్ నుండి బ్యాలెట్ బాక్సులు తీసుకొని వచ్చి పోలింగ్ సిబ్బందికి అందించడం జరిగిందని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, సంబంధిత పోలింగ్ సిబ్బంది వారి వారి పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న తర్వాత 11 వ తేదీనాడు ఉదయం 7 గంటలకు జరిగే ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పదో తేదీ సాయంత్రం వరకు పూర్తి చేసుకోవాలని, 11 వ తేదీ ఉదయం సెక్టరల్ ఆఫీసర్లు, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ కు సిల్ వేసి ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ అయిపోయే సమయంలో ఓటర్లు గనక ఉంటే ప్రత్యేకంగా తయారు చేసిన స్లిప్పులను అందించి ఓటింగ్ ప్రక్రియ అయిపోగానే సామాన్లన్నీ జాగ్రత్తగా తీసుకొని భద్రత నడుమ రూట్ ఆఫీసర్ల సమక్షంలో తిరిగి తీసుకురావాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి ఏ చిన్న సమస్య వచ్చినా సొంతంగా నిర్ణయం తీసుకోవద్దని, ఏ సమస్య ఉన్న సంబంధిత రూట్ అధికారికి, ఏఆర్ఓకి తెలియజేయాలని అన్నారు. పోలింగ్ ఏజెంట్ల ద్వారా టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు గురించి సమస్య వస్తే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కరించుకోవాలని అన్నారు. ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైన దగ్గరనుండి అన్ని పోలింగ్ స్టేషన్ ల నుండి గంటకు ఒకసారి పోలింగ్ సరళిని తప్పనిసరిగా ఏఆర్ఓకి తెలియజేయాలని అన్నారు. పోలింగ్ సెక్టరల్ అధికారుల నుండి మొదలుకొని పిఓ, ఓపిఓలు పోలింగ్ స్టేషన్లో వివిధ పనులకు నియమించిన సిబ్బంది అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామపంచాయతీ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ తాసిల్దార్ ప్రసాద్,ఎంపీఓ బాలయ్య, టి వో టి లు భాస్కర్, మోహన్, ఆర్ఐలు, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్

## అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**



శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా స్థానిక పోలీసు బలగాలతో చింతకాని మండలం రామకృష్ణపురం, పాతర్లపాడు గ్రామంలో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సాగేలా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నాకా బందీ నిర్వహించిన పోలీసులు.. కీలక పాయింట్లపై నిఘా పెట్టి తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని అన్నారు. ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే పోలీసు సిబ్బంది అనేక ప్రాంతాల్లో వీధుల్లో తిరుగుతూ.. ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూనే.. ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహిం చేందుకు ప్రజలందరూ సహకరిం చాలని, అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని కోరుతున్నామని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తికి, ఓటువేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని పెర్కొన్నారు.

పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేశామని తెలిపారు. అక్రమ మధ్యం, నగదు, కానుకల రవాణాను చెక్ పెట్టేందుకు చెక్ పోస్టుల ద్వారా నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ,బ్లూకోల్డ్ బృందాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ విధులు నిర్వహిస్తున్నట్లు పెర్కొన్నారు.



# పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు

## అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్

**ఖమ్మం అర్బన్, డిసెంబర్ 10(ప్రభాతవార్త)**



మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ లా !!అర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. గురువారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు రఘునాధపాలెం మండలం గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ బందోబస్తు, రూట్ మొబైల్ బందోబస్త్, పోలింగ్ స్టేషన్ బందోబస్త్ సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక మండల పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... ఎన్నికల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం లేకుండా ఏర్పాటు చేసిన బందోబస్త్ నేపథ్యంలో పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాద్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ఎన్నికల బందోబస్త్ ను విజయవంతం చేయాలని సూచించారు. శాంతి భద్రతల దృశ్య ఎన్నికల ఫలితాలు వెల్లడించిన అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. గ్రామాలలో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమార స్వామి, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు.

# శోభాయమానంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శోభాయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యాత్రధారణ, కంకణ ధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.